నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 06 జులై 2023

ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కకు సత్కారం



నవతెలంగాణ - ములుగు

ఎమ్మెల్యే డాక్టర్ దనసరి సీతక్క అమెరికా తానా సభలకు వెళ్తున్న విషయం విధితమే. ఈ సందర్భంగా బుధవారం ఆమెను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలకమండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వం కలిసి సత్కరించారు. జులై 9న సీతక్క జన్మదినం సందర్భంగా ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చిట్యాల ఎస్సైగా రమేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల ఎస్ఐగా జె రమేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై కృష్ణప్రసాద్ ఏటూర్‌నాగారం బదిలీపై వెళ్లారు. ఎస్పీ అటాచ్డ్ గా ఉన్న రమేష్‌ను చిట్యాల ఎస్ఐగా నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ రమేష్ కోరారు.




నేటితో ముగియనున్న

జర్నలిస్టుల 'దరఖాస్తుల స్వీకరణ'

నవతెలంగాణ- హనుమకొండ

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పరిధి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన నివేషన స్థలాల కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు దరఖాస్తుల స్వీకరణను సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కో-కన్వీనర్ వేముల నాగరాజు ప్రారంభించారు. కాకతీయ, ఏకశిల జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీల్లో సభ్యులుగా లేని 5ఏళ్లకుపైగా నగర పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు వారి దరఖాస్తులను నేడు(గురువారం) సాయంత్రం 5 గంటల లోగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలని సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ విజ్ఞప్తి చేశారు. సమయం లేనందున త్వరగా దరఖాస్తులు స్వీకరించి, స్క్రూటినీ పూర్తి చేసి, తుది జాబితా తయారుచేయటం, ప్రభుత్వానికి అర్హుల జాబితా అందించటం, స్థలాలు సాధించటం వర్కింగ్ జర్నలిస్టులకు అందించటం సిక్స్ మెన్ కమిటీ ముందున్న కర్తవ్యాలని లెనిన్ స్పష్టం చేశారు. ఇందుకుగాను అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు నేడు సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తులు అందజేయాలని చెప్పారు. గడువు పొడగించటం ఉండదనే విషయాన్ని స్పష్టం చేశారు. దరఖాస్తులను స్వీకరణను సిక్స్ మెన్ కమిటీ కో-కన్వీనర్ బొక్క దయాసాగర్, సభ్యులు బొల్లారపు సదయ్య పర్యవేక్షించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం సిక్స్ మెన్ కమిటీ ఆధ్వర్యంలో స్వీకరిస్తున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేసింది. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు 140 దరఖాస్తులు కమిటీకి అందాయి.



ఐదో షెడ్యూల్ పరిధికి 23 రెవెన్యూ గ్రామాలు

హైకోర్టు చారిత్రాత్మక తీర్పు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ములుగు జిల్లా మంగపేట మండలం లోని 23 రెవెన్యూ గ్రామాలు రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ పరిధిలోకే వస్తాయని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ సంచలన తీర్పునిచ్చింది. 75 ఏండ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం అనంతరం బుధవారం హైకోర్టు సంచలన తీర్పునివ్వడం చర్చనీయాంశంగా మారింది. ఈ రెవెన్యూ గ్రామాలు రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ పరిధిలోకి రావని ఆదివాసేతరులు, ఐదో షెడ్యూల్ పరిధిలోనికి వస్తాయని ఆదివాసీ నేతలు హైకోర్టునాశ్రయించారు. ఆదివాసీల తరుపున ప్రముఖ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుతో మంగపేట మండలంలోని కమలాపూర్, మంగపేట, తొండాయ లక్ష్మీపూర్, కోమటిపల్లి, బోరె నర్సాపూర్, చెరుపల్లి, తిమ్మంపేట, మల్లూరు, నర్సింహసాగర్, పూరేడుపల్లి, చంచుపల్లి, వాడగూడెం, రామనక్కపేట, గొల్లగూడెం, రాజుపేట, రామచంద్రునిపేట, బర్లగూడెం, దొమెడ, నేడుగూడెం, కత్తిగూడెం, బ్రహ్మణపల్లి, బండారుగూడెం, అక్కినపల్లి మల్లారం గ్రామాలు రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ పరిధిలోనివేనని నిర్ధారణయ్యింది. ఐదో షెడ్యూల్‌లో వున్న చట్టాలన్నీ ఈ గ్రామాలకు వర్తించనున్నాయి.



ఆర్ఎంపీ వైద్యుల

సమస్యల పరిష్కారానికి కృషి

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-గణపురం

ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కూతురు రమణ అధ్యక్షతన అసోసియేషన్ సమావేశం జరిగింది. కత్తి సంపత్ హాజరై మాట్లాడారు. గ్రామీణ వైద్యులు గ్రామాల్లో పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీల సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో గ్రామీణ వైద్యుల సమస్యల పట్ల మాట్లాడేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల కోసం కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో కూడా కమ్యూనిటీ హాల్ మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీ, పీఎంపీలు అందరూ ఒక కుటుంబంలో మెదలాలని కోరారు.నూతనంగా ఎంపికైన జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు, జిల్లా కోశాధికారి దౌడ రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు దూలం కుమారస్వామి గౌడ్, సహాయ కార్యదర్శి జన్నయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాములు. వెంకటేశ్వర్లు. శంకర్, శశిధర్, అన్వర్, సంతోష్, సంధ్య, శ్రీధర్, భాస్కర్, నరేష్, సాంబశివుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా అర్హులకు పోడు పట్టాలు పంపిణీ

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులైన గిరిజనులు అందరికీ పారదర్శకంగా పోడుపట్టాల పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం స్థానిక ఇల్లందు క్లబ్ లో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ 2006లో అటవీ సంరక్షణ చట్టం తీసుకువచ్చిన తర్వాత భూపాలపల్లి జిల్లా పరిధిలో గతంలో 1100మందికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేస్తే, నేడు జిల్లా వ్యాప్తంగా దాదాపు 3200మంది గిరిజనులకు పోడు పట్టాలు అందిస్తున్నామని అన్నారు. గతం కంటే దాదాపు 3 రెట్లు అధిక సంఖ్యలో అర్హులైన గిరిజనులకు పారదర్శకంగా పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం లేదని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న గిరిజనులకు సైతం రైతుబంధు అమలు చేస్తున్నారని, పోడు పట్టాలు అందుకున్న ప్రతి ఒక్కరికి రైతుబంధు పథకం అమలవుతుందని పేర్కొన్నారు. గిరిజనులకు ప్రభుత్వం పోడు భూముల పట్టాతో పాటు గిరి వికాసం పథకం కింద వ్యవసాయ భూములలో ఉచితంగా బోర్లు వేయించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాల పంపిణీతో పాటు గిరిజన వికాసం కింద సాగునీటి సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. పోడు పట్టాలు అందుకున్న గిరిజనులకు ఆయిల్ ఫామ్ సాగు కింద ప్రోత్సాహకాలు కూడా అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు పై గిరిజనులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... గిరిజనుల సమగ్ర వికాసానికి సీఎం కేసీఆర్ పటిష్ట చర్యలు చేపట్టారని అన్నారు. తండాలు పంచాయతీలు కావాలని 60 ఏళ్ళ గిరిజనుల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారని అన్నారు. రాష్ట్రంలో గిరిజనుల జనాభా పెరిగినందున వారి రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికిపోడు భూముల పట్టాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మరికొంతమంది గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందని, త్వరలో ప్రభుత్వంతో చర్చించి మరోసారి సర్వే నిర్వహించి మిగిలిన వారికి సైతం పట్టాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇంచు అటవీ భూమి సైతం ఆక్రమణకు గురికాకుండా సంరక్షించాలని అన్నారు. భూపాలపల్లి రెవెన్యూ భూమిలో వ్యవసాయం చేసుకునే వారికి సైతం పట్టాలు అందించేందుకు ప్రతిపాదనలు తయారుచేసి సీసీఎల్ఏకు పంపామని, త్వరలో వారికి సైతం భూమి పంపిణీ చేస్తామని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ఓఎఫ్ఆర్-2006 చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులను ఎంపిక చేసి పోడు భూముల పట్టా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. పోడు భూములతోపాటు రైతుబంధు పథకం అమలవుతుందని, ఎఫ్‌పిఒ ఏర్పాటులో గిరిజన రైతులు భాగస్వామ్యం అవుతారని అన్నారు. ఉద్యాన వన పంటలకు అందించే సబ్సిడి సైతం పోడు భూముల హక్కుదారులు అర్హత సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రమేష్, జెడ్పి సీఈఓ విజయలక్ష్మి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

హక్కుల సాధనకు టోకెన్ సమ్మె నోటిస్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ)



నవతెలంగాణ-జనగామ

మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10, 11,12 తేదీల్లో నిర్వహించే టోకెన్ సమ్మె నోటిస్‌ను స్థానిక కలెక్టరేట్ డీఈఓ కార్యాలయంలో డీఈఓ రాముకు అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు 3000 రూపాయల వేతనాన్ని పెంచుతూ సర్క్యులర్ విడుదల చేసినప్పటికీ ఇప్పటికీ వేతనాలు చెల్లించలేదని అన్నారు. 8 నెలల నుండి బిల్లులు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. 2023 ఫిబ్రవరి 3న జీఓ 8 విడుదల చేసిందన్నారు. నాటి నుండి ఏరియల్‌తో సహా వేతనాలు చెల్లించాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంధమల్ల ఆదిలక్ష్మి, రాణి, ఎల్లమ్మ, లీల, నజీయాబేగం, సవిత, కవిత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7,8 తేదీల్లో 48 గంటల నిరహార దీక్ష

మాజీ ఎంపీ సీతారాంనాయక్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు విషయంలో కేంద్ర విధానాలను నిరసిస్తూ, మోడీ పర్యటనను దృష్టిలో పెట్టుకొని ఈనెల 7,8 తేదీల్లో ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద 48 గంటల నిరహార దీక్ష చేయనున్నట్లు మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ తెలిపారు. బుధవారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులోని అతిధి గహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసే వరకు ఇక నుండి కేంద్రంపై యుద్ధమేనని అన్నారు. గిరిజనుల కోసం చట్ట సభలలో ఆమోదం పొందిన కోచ్ ఫ్యాక్టరీ ,బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటి ఏర్పాటుకు నోచుకోకపోవడం దౌర్భాగ్యమన్నారు. తెలంగాణలోని బీజేపీ ఎంపీలు అబద్ధాలు ఆడుతూ కేంద్రం నిధులు తేవడంలో విఫలమవ్వడం బాధాకరమని అన్నారు. వారి అబద్దాల మూలంగా తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తింటున్నాయని అన్నారు. ఇలా గతంలో ములుగు గిరిజన విశ్వ విద్యాలయానికి స్థల సేకరణ జరుగలేదని రాష్ట్రానికి చెందిన ఒక కేంద్ర మంత్రి అబద్దాలు ఆడటం శోచనీయమని అన్నారు. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సటి కోసం డిపిఆర్‌లు కావాలంటే సెంట్రల్ యూనివర్సిటి విసి, ఐదుగురితో కూడిన కమిటీని 2019 లో ఏర్పాటు చేశారన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో ములుగు, మహబూబాబాద్‌లో గిరిజన యూనివర్సిటీ కోసమని స్థల సేకరణ కోసం ఉన్న పూర్తి భూమి వివరాలను అప్పగించామన్నారు. గిరిజన యూనివర్సిటీకి 336 ఎకరాల భూమిని కేటాయించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా యూనివర్సిటి ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు. 8వ తేదీ లోపు మోడీ గిరిజన విశ్వ విద్యాలయాన్ని ములుగు జిల్లాలో ఏర్పాటుచేస్తున్నామని ప్రకటన విడుదల చేస్తే తమ నిరహార దీక్షను విరమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు, వెంకటాపూర్ మండలబీఆర్ఎస్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, గై అశోక్, భూక్య మురళి. విద్యార్థి విభాగం నాయకులు మోతె రాజు, విష్ణు వర్ధన్, భూక్యఅమర్ సింగ్, ఎంపిటిసిల జిల్లాఫోరం అధ్యక్షులు పోరికవిజయ్ రాం నాయక్, బైకాని సాగర్, కోగిల మహేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని హంగులతో ప్రారంభం కానున్న ఆర్టీఓ కార్యాలయం

అన్ని హంగులతో ములుగు జిల్లాలో ఆర్టీఓ కార్యాలయం త్వరలోనే ప్రారంభం కానుందని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. సంబంధిత పనులను బీఆర్ఎస్ స్థానిక శ్రేణులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. తాను ములుగు జిల్లాలో ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు కోసం ఎన్నో సార్లు రాష్ట్ర మంత్రులు కేటీఆర్,హరీష్ రావు, జిల్లా ఇన్‌చార్జి, మంత్రి సత్యవతి రాథోడ్, రవాణా శాఖ కమీషనర్లను కలిసినట్టు తెలిపారు. ఇకపై ములుగు జిల్లాలో టిఎస్ 37 నంబర్‌తో వాహన రిజిస్ట్రేషన్‌లు కానున్నాయని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు తన కృషికి దక్కిన ఫలితంగా తాను భావిస్తున్నానన్నారు. ఆర్టీఓ కార్యాలయం ప్రారంభోత్సవంతో ములుగు జిల్లా ప్రజలకు రవాణా శాఖకు సంబంధించిన పనులు సులభతరం కానున్నాయని అన్నారు. ఆయన వెంట ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్,గైఅశోక్, భూక్య మురళి ,ఎంపిటిసిలఫోరంజిల్లా అధ్యక్షులు పోరికవిజయ్ రాం నాయక్, ఆత్మ చైర్మన్ చక్రపాణి, మోతెరాజు,విష్ణు వర్ధన్, కోగిల మహేష్, బైకాని సాగర్, రాహుల్ తదితరులు ఉన్నారు.

9వ విడత హరితహారం పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో పకడ్బందీగా 9వ విడత హరితహారం కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. హరితహారంలో మొక్కలు నాటే అంశంపై బుధవారం ప్రగతి భవన్ మీటింగ్‌లో అదనపు కలెక్టర్‌తో కలిసి, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9వ హరితహారం కార్యక్రమంలో 27.683 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగాయ పెట్టుకున్నామన్నారు. ఇరిగేషన్ కెనాల్ లు, కుంటలు,చెరువులు, నూతన కాలెక్టరేట్ మరియు రహదారుల వెంట పెద్దఎత్తున బండ్, ఆవెన్యూ, బల్క్ ప్లాంటేషన్ ద్వారా మొక్కలను నాటాలన్నారు. జిల్లా వ్యాప్తంగా చెరువులు, కెనాళ్ల వద్ద సంపద వనాలు, రహదారులకు ఇరువైపులా ఆకర్షనీయంగా కనబడేలా ఒకేరకమైన మొక్కలను నాటాలన్నారు. అనువైన ప్రదేశాలను గుర్తించి ప్లానిటేషన్ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రధాన రహదారుల వెంబడి ఇంకా మొక్కలు నాటవలసిన ప్రాంతాలను గుర్తించాలని, పిచ్చి మొక్కలు, గుబురు మొక్కలు లేకుండా శుభ్రం చేయించిన తరువాత పెద్ద సైజులో ఉండే మొక్కలను నాటాలని సూచించారు. ప్రతి మండలం, జీపీల పరిధిలో నర్సరీల వారీగా ప్రణాళికతో, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రకారం మొక్కలు టార్గెట్ మేరకు ఇంటింటికి అందించాలని అన్నారు. ప్లాంటేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా వారంలో మూడు సార్లు నీరు అందించాలని అన్నారు. గతంలో నాటిన మొక్కల సర్వైవల్ శాతంను తనిఖీలు చేయాలని తెలిపారు. అధికారులు మరింత చురుకైన పాత్ర ప్రదర్శించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, డీఆర్డీఓ పీడీ పురుషోత్తం, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు, అటవీశాఖ, విద్యాశాఖ, సింగరేణి, విద్యుత్‌శాఖ, నీటిపారుదలశాఖ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

8న ప్రధాని మోడీ రాక...

రూ.6,100 కోట్ల పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 8వ తేదీన వరంగల్‌కు రానున్నారు. 8వ తేదీ ఉదయం 10.35 గంటలకు హెలికాప్టర్‌లో వరంగల్‌కు చేరుకోనున్నారు. 10.45 గంటల నుండి 11.20 గంటల వరకు వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. 11.30 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రూ.6,100 కోట్ల పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. కాజీపేటలో రూ.521 కోట్లతో నిర్మించనున్న వ్యాగన్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు. రూ.5,550 కోట్లతో తలపెట్టనున్న 176 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. వరంగల్-మంచిర్యాల (నాగ్‌పూర్-విజయవాడ కారిడార్) మధ్య 108 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ రహదారితో వరంగల్-మంచిర్యాల మధ్య 34 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. అదేవిధంగా వరంగల్-కరీంనగర్ (ఎన్‌హెచ్ 563) మధ్య 68 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారిని 4 లేన్ల రహదారిగా విస్తరించనున్నారు.



గిరిజన రైతు మృతిపై

వేగవంతమైన విచారణ

ఏటూర్‌నాగారం ఐటిడిఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి రాజునాయక్ గిరిజన రైతు ఇటీవల పోడు భూమి కోసం పోరాటం చేసి ఫారెస్ట్ అధికారుల వేధింపులతో మనస్తాపం చెంది గుండె పోటుతో మతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏటూర్‌నాగారం ఐటీడీఏ అధికారి అంకిత్ విచారణ వేగవంతం చేశారు. మూడు నెలల క్రితం అటవీశాఖ అధికారుల వేధింపుల వల్ల మతి చెందిన రాజు నాయక్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా, మండల ఎన్ హెచ్ ఆర్సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీతోపాటు పలు గిరిజన సంఘాలు ధర్నాలు రాస్తారోకోలు చేశారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖ ఎర్రబెల్లి దయాకర్‌రావుకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సైతం సమర్పించారు. ఈ మేరకు గిరిజన శాఖ చెందిన డీటీడీఓ దొంతుబోయిన వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత, అటవీ శాఖ అధికారులు కొయ్యూరు రేంజ్ అధికారి కిరణ్, డ్యూటీ డేంజర్ కొమురయ్య, సెక్షన్ అధికారి ఇంతియాజ్ అలీ, బీట్ అధికారి వనజ రెండు నెలల క్రితం విచారణ చేపట్టారు. బుధవారం ఐటిడిఏ పీఓ అంకిత్ ఆధ్వర్యంలో విచారణ వేగంవంతం చేశారు. అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రాజునాయక్ కూతురు 6వ తరగతిలో ఉచితంగా చదువుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. రాజు నాయక్ భూముల పత్రాలు,భూ హద్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ సరితా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృత్యువాత

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మత్యువాత పడిన ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలం పంభాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... పంభాపూర్ గ్రామంలో ఆదివాసి గిరిజన రైతు నాలి సమ్మయ్యకు చెందిన దుక్కిటెద్దు పంభాపూర్ లోని శివాలయం వద్ద మినీ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకి మతిచెందింది. దాని విలువ సుమారు రూ.40 వేలు ఉంటుందని, నిరుపేద ఆదివాసి గిరిజన రైతుకు ఆర్థిక సాయం అందించి తన వ్యవసాయానికి తోడ్పడాలని అధికారులను స్థానికులు కోరారు. కాగా ఆదివాసి గిరిజన సంఘాలు కూడా ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి నాలి సమ్మయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాయి.

వ్యక్తిని గాయపరిచిన కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

నవతెలంగాణ - ములుగు

వ్యక్తిని గాయపరిచిన కేసులో ఇద్దరికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ములుగు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి రామమోహన్ రెడ్డి బుధవారం తీర్పును వెలువరించారు. ములుగు జిల్లా దేవ్‌నగర్ గ్రామానికి చెందిన బొమ్మరబోయిన రాజ్‌కుమార్, బొమ్మరబోయిన ఈశ్వరమ్మ ను ఇదే గ్రామానికి చెందిన బొమ్మరబోయిన కుమారస్వామి 2015లో వ్యక్తిగత దూషణలు చేస్తూ, కర్రతో గాయపరిచాడు. దీంతో కుమారస్వామి ములుగు పోలీస్ స్టేషన్లఓ ఫిర్యాదు చేయగా అతని తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పావని వాదనలు వినిపించారు. ములుగు ఎస్హెచ్ఓ లక్ష్మారెడ్డి పర్యవేక్షించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఓంకార్ యాదవ్, ములుగు పోలిస్‌స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ అరుణ్ కోర్టుకు సరైన సాక్షాధారాలను సమర్పించారు. వాదనలను విని నేరం రుజువైనట్లు జడ్జి రామమోహన్ రెడ్డి గుర్తించి తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితులకు సంవత్సరం సాధారణ జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ఎస్సై మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత నంబర్ల నుంచి ఫోన్ వస్తే లిఫ్ట్ చేయొద్దని అన్నారు. తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దనియ అన్నారు. ఫేస్‌బుక్‌ల్లో తెలియని వ్యక్తులకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపియొద్దని సూచించారు. ఓఎల్‌ఎక్స్ లో వస్తువులు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. సైబర్ నేరాల బారీన పడితే 1930 లేదా డయల్ 100కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరధృతి, ఏఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్ అస్లం జానీ లాల్ సింగ్, ఉమెన్ కానిస్టేబుల్ ఎం మమత, పాల్గొన్నారు.

జీఓ 46తో ములుగు జిల్లాకు తీవ్ర అన్యాయం : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

జీఓ 46తో ములుగు జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, నిరుద్యోగులకు శాపంగా జీఓ ఉందని, వెంటనే ఆ జీఓను రద్దు చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. బుధవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాహుల్‌గాంధీని కించపరిచేలా మాట్లాడుతున్న మంత్రులకు తగదని అన్నారు. కాంగ్రెస్, సోనియమ్మ, రాహుల్ గాంధీ చొరవలేకుండా తెలంగాణ వచ్చేది కాదన్నారు. జీఓ 317 తీసుకొచ్చి ఉద్యోగ కుటుంబాలను ఆగం చేస్తామన్నారని అన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్త రిక్రూట్మెంట్ వచ్చేసరికి అనేక కోతలు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తెలంగాణ వచ్చిన కూడా ఉద్యోగాలు రావడం లేదని, ఎంతోమంది యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందన్నారు.కొత్తగా



పోలీస్ నోటిఫికేషన్‌లో ములుగు జిల్లాకు 2 శాతం మాత్రమే అర్హత సాధించే పరిస్థితి వచ్చిందన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసమే 46 జీవోను తీసుకువచ్చినట్టు తెలిపారు. ఇప్ప టికైనా ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత చర్యలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,కొత్త గూడ ఎంపీపీ విజయ రూపు సింగ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, నల్లెల భరత్ కుమార్,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, వంశీ కృష్ణ,మహిళా కాంగ్రెస్ నాయకురాలు పడిగే పార్వతి,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు,తో పాటు తదితరులు పాల్గొన్నారు.



డిగ్రీ కాలేజీని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 17 నూతన బీసీ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలను మంజూరు చేసింది. ఇందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నూతన డిగ్రీ బీసీ రెసిడెన్షియల్ కళాశాల మంజూరైంది. ఈ కళాశాలను ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడం కోసం విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అన్ని వసతి, సదుపాయాలు అనువుగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాస్టల్‌లోని బ్లాక్ -ఏను జిల్లా కలెక్టర్ తోభవేష్‌మిశ్రా, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బుధవారం సందర్శించారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ, మహాత్మ జ్యోతిబాపూలే జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు ,ప్రిన్సిపాల్ శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లిలోని వెలిశాలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారు. మౌళిక వసతుల కల్పనకు అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ సరఫరా కోసం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, మునిసిపాలిటీ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం లబ్దిదారులకు నీటిసరఫరా కోసం ఓహెచ్ఎస్ ఆర్ ట్యాంకులను నిర్మించాలని అన్నారు. అవసరమైన సామర్థ్యాన్ని బట్టి మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా ఇళ్లకు నీటి సరఫరా అందించాలని అన్నారు. వీటికి అయ్యే ఖర్చు అంచనా వేసి వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని బ్లాక్‌లలో పెయింటింగ్ పూర్తి చేసి విద్యుత్ సరఫరా అందించేలా చూడాలని అన్నారు. లబ్దిదారులకు విద్యుత్ కలెక్షన్ కోసం లబ్దిదారులు మీటర్లు బిగించుకొని విద్యుత్ వాడుకోవాలని అన్నారు. పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ఆగస్ట్ నెలాకరుకల్లా లబ్దిదారులందరికి ఇళ్లను అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దివాకర, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ అనిల్ కుమార్, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉపాధ్యాడిపై దాడి సరికాదు : యూటీఎఫ్

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీరెల్లి గ్రామపంచాయతీ పరిధి ఆశన్నగూడ ఎల్లాపూర్ జీపీఎస్ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు తోలెం రవికుమార్‌పై విచక్షణారహితంగా దుర్భాషలాడుతూ దాడి సరికాదని, ఘటనకు పాల్పడిన మెస్సు శివకుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు అన్నారు. మండల కేంద్రంలో ఉపాధ్యాయుల బృందంతో బుధవారం నిరసన తెలిపారు. లేదంటే మండల, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతంగా ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్లఓ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫనికుమార్, నాగేశ్వరరావు, హనుమంత్, బుచ్చయ్య, లింగయ్య, గ్రామస్తులు ఆదినారాయణ, వట్టం వెంకటయ్య, సోలం బుచ్చక్క తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్‌లో ఫీజులను నియంత్రించాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో ఉన్న ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థల్లో విద్యను వ్యాపారం చేస్తూ విచ్చలవిడిగా లక్షల రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. పాఠశాలలో పుస్తకాలు, యూనిఫామ్స్, టై బెల్టు, అమ్ముతున్నా విద్యాశాఖ అధికారుల పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. అనుమతులు లేని పాఠశాలను సీజ్ చేయాలని అన్నారు. అనుభవజ్ఞులు లేని ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పిస్తూ, ఫిట్నెస్ లేని స్కూల్ వ్యాన్లను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నారని మండిపడ్డారు. నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు ఉద్రిక్తం చేస్తామని జోసెఫ్ హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహమ్మద్ జుబేర్, కొమ్మెర రమేష్ చారి, ఆముదాల వైష్ణవి, బొల్లి సుష్మిత, అనగాని రేష్మ, మురహరి సౌజన్య, చంద్రగిరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి:ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ - ములుగు

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డీఈవో పాణినికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబం ధనలు పాటించ కుండా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఎలాంటి వసతులు లేకుండా షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా స్కూళ్లను నడుపుతున్నారని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. తక్షణమే ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. రాజకుమార్, గణేష్, రాజు, రమేష్, ప్రవీణ్, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలంలోని ఎంఆర్సి సిబ్బంది కి మౌలిక వసతులు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, వెంకటాపూర్ మండల అధ్యక్షులు జి రాందేవ్ కోరారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణినీకి వినతి పత్రం అందజేశారు. కన్నాయిగూడెం మండలంలోని ఎంఆర్సి భవనం నిరుపయోగంగా ఉందన్నారు. సిబ్బంది, కంప్యూటర్, వనరులు లేవన్నారు. రోజువారి పనులు, బడిబాట కార్యక్రమాలు, వీఈఆర్ రిజిస్టర్ పనులు చేయాలంటే ప్రైవేట్ వ్యక్తులపై ఆధార పడాల్సి వస్తుందన్నారు. డీఈవో పాణినీ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

'పెసా గ్రామసభ నిర్వహించాలి'

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం మండలం పూజారిగూడె లో ఇసుక క్వారీ నిర్వహణకు పెసా గ్రామ సభ నిర్వహించాలని శ్రీ కొమ్మలమ్మ గిరిజన ఇసుక క్వారీ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు. బుధవారం తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం యాసం రాజు మాట్లాడుతూ.. పూజారి గూడెం పెసా గ్రామసభ అంకన్న గూడెం క్లస్టర్ ప్రకారం నిర్వహించాలన్నారు. వెంకటాపురం మండలంలో గిరిజన ఇసుక క్వారీలకు సంబంధించిన పెసా గ్రామ సభను తహసీల్దార్ లేకుండా నిర్వహించడం బాధ్యతా రహితం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన ఇసుక క్వారీ పెసా గ్రామ సభకు తహసీల్దార్ పాల్గొనే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పెసా గ్రామ సభలను సక్రమంగా జరగనివ్వకుండా కొందరు గిరిజనేతలు - గిరిజనులను రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు విచారణ జరిపి గ్రామ సభ ఏర్పాటు చేయాలని కోరారు.

యువతకు ఆదర్శప్రాయుడు సమ్మయ్య దొర

నవతెలంగాణ - కాటారం

మంథని ప్రాంత యువతకు ఆదర్శప్రాయుడు కుడుమేత సమ్మయ్య దొర అని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఆదివారం పేట గ్రామంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గిరిజన పోరాట యోధుడు కుడుమేత సమ్మయ్య దొరకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత ఆదివాసి సమస్యలపై పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులపై భూ నిర్వాసితుల సమస్యలపై పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి సమ్మయ్య దొర అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుంటి మల్లయ్య, పీక కిరణ్ బుర్రి శివరాజు, అక్కల బాపు, మల్లయ్య, ఆగండి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ సదానందంకు ఘన నివాళి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం బెగుళూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ ఆకుల సదానందం మృతి చెందిన విషయం విధితమే. ఆయన పార్థీవ దేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి బీఆర్ ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ బుధవారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ మాజీ ఎంపీపీ ఆకుల సదానందం మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు బీఆర్ ఎస్ అండగా ఉంటుందని అన్నారు. ఆయనవెంట పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షులు , కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, పార్టీ మంథని నియోజక వర్గం మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, ఎంపీటీసీ చల్ల



పద్మ ఒదెల్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు అస్కరి ప్రకాష్, పెండ్యాల మనోహర్, తదితరులు ఉన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

మండలంలోని వివిధ గ్రామాలలో మృతి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. పార్టీ సీనియర్ నాయకుడు తిరుమల రావు తండ్రి రాజేశ్వర్‌రావు దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్ని, పుష్పాంజలి ఘటించారు. కొండాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మామిడి సర్వేశం సతీమణి నర్సమ్మ మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పూలసాని లక్ష్మీనరసింహారావు, కొండాపూర్ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి. మోతే కరుణాకర్ రెడ్డి. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి. సర్పంచ్ దేవేందర్‌గౌడ్



ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, బీఆర్ఎస్ అధ్యక్షులు గుర్రం తిరుపతిగౌడ్. కొండాపూర్ అధ్యక్షులు రవి, సారయ్య, కొండాపూర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కిష్ట స్వామీ, కొండాపూర్ సర్పంచ్ మామిడి రవీందర్ పాల్గొన్నారు.



వన భోజనాలకు తరలివెళ్లిన గ్రామస్తులు

నవతెలంగాణ-గణపురం

మండలం మండలం చెల్పూర్ గ్రామంలో మాల కులస్తులు బుధవారం వన భోజనానికి తరలివెళ్లారు. మహంకాలమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ ఎంపీటీసీ -2 చెన్నూరి రమాదేవిమధుకర్, వార్డు సభ్యులు దారకొండ శిరీష నాగరాజు, కులపెద్దలు పైడిమల్ల దేవేందర్, చెన్నూరి సమ్మయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కోర్టుతీర్పు పట్ల ఆదివాసీల హర్షం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 23 గ్రామాలు షెడ్యూలు ప్రాంతాలేనంటూ హైకోర్టు బుధవారం ఇచ్చిన తీర్పు పట్ల మండలంలోని ఆదివాసీ గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. గిరిజనులు గిరిజనేతరలు చేసిన సుధీర్ఘ పోరాటంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. మండలంలోని ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల సుదీర్ఘ పోరాటానికి తగిన తీర్పు లభించిందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పొదెం క్రిష్ణ ప్రసాద్, గొప్ప సమ్మరావు, కొండా



చెంచయ్య, తల్లడి నాగేశ్వరరావు, అయ్యోరి యానయ్య, గొప్ప వీరయ్య, కోరెం శ్రీనివాసు, రామయ్య, పొదెం రవికుమార్, డబ్బుల ముత్యాలరావు, కొండా రామయ్య మడి శోభన్, నల్లెబోయిన లక్ష్మణరావులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ జీవో విడుదల చేసినరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరీక గోవింద్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో పాలాభిషేకం చేశారు. ములుగు జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఇంచార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మసరగాని వినయ్‌కుమార్, రాసమల్ల సురేందర్, కోకిల



మహేష్, చిక్కుల రాములు, నర్సాపూర్ పిఎస్ చైర్మన్ రమేష్, కోటేశ్వరరావు, సాగర్, అమర్ సింగ్, రాజా హుస్సేన్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నబీ, కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఇఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం సెప్టెంబర్ నుంచి నేటి వరకు కోడిగుడ్ల బిల్లులు, పెంచిన గౌరవ వేతనం నెలకు రూ.3000 ఏరియల్ తో సహా చెల్లించాలని కోరారు. ప్రభుత్వాలు తక్షణమే పెండింగ్ ఉన్న బకాయిలన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడుతామని అన్నారు. యూనియన్ నాయకులు, నీరట రాజమ్మ, అన్నారపు భద్రమ్మ, నీరటి రాధమ్మ, లలిత పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు శారదా కోరారు. బుధవారం మండల విద్యాధికారి దేవానాయక్, తాసిల్దార్ మాధవిలకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా కాల్వపల్లి శారద మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈనెల 11, 12, 13 తేదీలలో టోకెన్ సమ్మెకు వెళుతున్నట్టు వెల్లడించారు. మధ్యాహ్న భోజనానికి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, తొలగించిన కార్మికులను విధుల్లో చేర్చుకోవాలని, డిమాండ్ చేశారు. 20 ఏళ్ల నుంచి పిల్లలకు వండి పెడుతున్న కార్మికులను ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు





గుర్తింపు కార్డులు, కాటన్ చీరలు, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పాలని చూడడం కార్మికుల కడుపు కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని అన్నారు. పాఠశాలల్లో వంట పాత్రలు, సబ్సిడీ వంట గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 13 లోపు సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. చిర్ర వెంకటమ్మ సుజాత పావని బుజ్జమ్మ గట్టక్క పద్మ వెంకటమ్మ లచ్చక్క మల్లమ్మ లక్ష్మి నరసమ్మ తో పాటు పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి : సర్పంచ్

నవతెలంగాణ-చిట్యాల

రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడీ కంద్రాల్లో చేర్పించాలని సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద తో కలిసి పదిమంది పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో పేరు నమోదు చేశారు. అనంతరం ఐదుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తారని తెలిపారు. దీనిని సద్వినియం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం కిరణ్ ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ వెంకటరమణ శారద, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు టీకాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

హాదేవపూర్ మండల పరిధిలోని అంబటొపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యస్ మాశూక్ అలీ, హెచ్ఎ కే.సత్య నారాయణ, ఏఎన్ఎం శైలజ, శ్రీదేవి, ఆశాలు సారక్క, శారద పాల్గొన్నారు.



'బీబీ చారి' చేయూత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు మాజీ కౌన్సిలర్ బేతోజు వజ్రమని, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బేతోజు భరత్ కుమార్, బీబీ చారి స్టీల్ గ్రిల్స్‌కు కావాలసిన ఆర్థిక సహాయం చేస్తామని ముందుగా రూ.5050 సుభాష్ కాలనీ రజక సంఘం నాయకులకు బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రావుల సూరయ్య, బిజిగిరి సంపత్,జంగుపెల్లి రాయమల్లు, పైడి పెల్లి రమేష్,పోగుల శ్రీనివాస్, రావుల పాశం, వైనాల నారాయణ, కొత్తకొండ కనకయ్య. పార్టీ 17వ వార్డ్ అధ్యక్షులు భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



'అనుమతులు లేకుంటే చర్యలు'

నవతెలంగాణ- ములుగు

ప్రైవేట్ ఆస్పత్రిలోనీ యజమానులు చట్టపరమైన అనుమతులు కలిగి ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం పస్రా గ్రామంలో జయ నర్సింగ్ హోమ్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించి రికార్డ్స్,లైసెన్సు, వైద్య సేవలు గురించి డాక్టర్ మంజులను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలుగా జరిగిన ప్రసవాలను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. సి సెక్షన్ తప్పనిసరి అయితే తప్ప చేయకూడదని సూచించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా, డెంగు లాంటి కేసులు ఏవైనా రిజిస్టర్ అయితే వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. వారిని ప్రభుత్వ సౌకర్యం ఉన్న ఆసుపత్రికి పంపించాలని కోరారు. వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, హెచ్ఇ భాస్కర్ ఉన్నారు.

మల్టీ గ్రెయిన్ మిల్లెట్ మిక్స్ కిచిడి ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్వాడీ ఐదవ సెంటర్‌లో బుధవారం పోషక విలువలతో కూడిన మల్టీ గ్రేయిన్ మిల్లెట్ మిక్స్ కిచిడి తయారు చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ రాణిబాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ ఆధ్వర్యంలో తల్లులు, పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాధిక మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు 100 గ్రాములు, పిల్లలకు 50 గ్రాములు కిచిడి అందించామని అన్నారు. పోషక విలువలతో కూడిన 20 గ్రాముల రాగి లడ్డు ప్రతి మంగళవారం, శుక్రవారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి అంగన్వాడీ టీచర్స్ సత్యవాణి సుజాత, నాగలత ,సుశీల, సరోజన తోపాటు ఆయాలు గర్భిణీలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందాలి : ఏఎస్పి

నవతెలంగాణ-వాజేడు

పోలీసులు అంటే ప్రజలలో సదాభిప్రాయం కలిగేలా పని చేసి ప్రజల మన్నలను పొందాలని ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి అంకీత్ అన్నారు. బుధవారం వాజేడు పోలిస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. క్రైమ్ రికార్డ్స్, సిబ్బంది పనితీరును, గ్రామ పోలిస్ అమలు తీరుపై రికార్డులను తనిఖీచేశారు, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పోలిస్ స్టేషన్ సెక్యూరిటీ పనితీరుపై తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సీఐ శివప్రసాద్, వాజేడు ఎస్సై అశోక్, ఏఎస్ఐ లతీఫ్ పాష, సివిల్ పోలిస్ సిబ్బంది, సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



దరఖాస్తుదారుల ఇండ్లు పరిశీలన

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో బీసీ రుణాలపై మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు అధ్వర్యంలో బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇండ్లను బుధవారం పరిశీలించారు. అనంతరం బొగ్గులపల్లె అంగన్వాబాసెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రభుత్వ భూపంపిణీ చేయాలి



నవతెలంగాణ-వరంగల్

నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంచి ఇవ్వాలని ఎంసీపీఐ(యూ) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి గోవర్ధన్ అన్నారు. వరంగల్ డిప్యూటీ తహశీల్దార్ రేణుకకు బుధవారంవినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 14వ డివిజన్ ఏనుమాముల పరిధి ముసలమ్మకుంటలోని 18 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు రియల్ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నారు. అదేవిధం గా కోట చెరువులో ఉన్న 39ఎకరాల మిగిలిన ప్రభుత్వ భూమి ఇంకా చెరువు శి ఖం భూమిని కబ్జా చేయడానికి అక్రమంగా ఆక్రమించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి అజయ్‌కుమార్, అన్నే బోయిన ప్రేమలత, అంగిడి అనూష, ఓని రేణుక, పోకల సుధీర్, పల్లకొండ హరీష, బోడఅనూష, వెల్దండి మాధవి, భూక్య శ్రీకాంత్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

సమావేశ మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇటీవల ఆధునీకరణ చేసిన సమావేశ మందిరాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్, మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు,జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్, ఎంపిడిఓ సంతోష్‌కుమార్, తహసీల్దార్ కోమి అజ్మీరా, ఎంపీఓ పాక శ్రీనివాస్, సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ బి డిమాండ్ చేసింది. మండలపరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లను సీజ్ చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ఆవరణలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాల కౌంటర్లను సీజ్ చేయాలని కోరుతూ హనుమకొండ ఎంఈఓకు ఏఐఎస్‌బి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా నాయకులు పెండ్యాల సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్ట రాజ్యంగా అనధికారికంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు నెల గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వా నికి అని డిమాండ్ చేస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల ఆవరణలో విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాల కౌంటర్లను తక్షణమే సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రోహిత్ మోహ్సిన్, సాజిద్, ప్రవీణ్, రాజు ఉన్నారు.

రైతు వేదికలో చోరీకి యత్నం



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని రైతువేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారి ఛాంబర్లో గుర్తుతెలియని వ్యక్తి చోరీకి యత్నించిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలోఎలాంటి వస్తువులు దొంగతనం జరగకపోవ డంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే శాయంపేట గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి స్టెల్లా చాంబర్ లో ఉన్న కిటికీ కి లాక్ పనిచేయకపోవడంతో, ఒక ప్రక్క గ్లాస్ డోర్, మరోపక్క మెష్ జాలి వేసి లాక్ చేశారు. బుధవారం ఉదయం10 గంటలకు ఎఇఓ స్టెల్లా రైతు వేదికలో విధులకు హాజరు కాగా ఆమె చాంబర్ లోని కిటికీ మెష్ జాలి చింపి ఉండడం, ప్రభుత్వం జారీచేసిన వాల్‌పోస్టర్లు చింపిఉండడం, బీరువా తాళం పగలగొట్టినట్లుగా ఉండడానికి గుర్తించిన ఏ ఈ ఓ మండల వ్యవసాయ అధికారి గంగా జమునకు సమాచారం అందించింది. ఏఓ రైతు వేదికను చేరుకొని పరిశీలించింది. ఇదే విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసు అధికారులు సంద ర్శించి దర్యాప్తు చేపట్టారు. గుర్తుతెలియని వ్యక్తులు కిటికీ ద్వారా ఛాంబర్ లోకి ప్రవేశించి బీరువా పగలగొట్టే ప్రయత్నంచేశారని గుర్తించారు. బీరువాలో మైక్ సెట్, రైతు బంధు, రైతు బీమా దరఖాస్తుఫారాలు ఉన్నట్లు ఏఈఓ తెలిపారు. రైతు వేదిక సమీపాన మద్యందుకాణం ఉండడంతో మందుబాబులే ఈ ఘటనకు పా ల్పడి ఉంటారని రైతులు చర్చించుకోవడం గమనార్హం. ఈ ఘటనలో ఎలాంటి వస్తువులు దొంగిలించపడకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

జిల్లా స్థాయి ఐక్య సదస్సు విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ

జాయింట్ ఫోరంఆఫ్ రెస్టోరేషన్ ఆఫ్‌ఓల్డ్‌పెన్షన్ స్కీమ్ ఆధ్వర్యంలో జులై 9న కాజీపేటలోజిల్లాస్థాయి ఐక్యసదస్సు జూలై 23న రాష్ట్రసదస్సు జరుగు తుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు సోమశేఖర్ ప్రకటించారు. నూతన పె న్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అందులో భా గంగా మన రాష్ట్రంలో ఈనెల 23నజరిగే సదస్సుకు సంబంధించిన గోడపత్రికల ఆవిష్కరణ బుధవారం జరిగింది. ఈ ఆవిష్కరణలో రాష్ట్ర బాధ్యులు సోమశేఖర్ భోగేశ్వర్, ఎస్.తిరుపతి హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు సుదర్శనం,పెండెం రాజు, బి.వెంకట్‌రెడ్డి,కె.శ్రీనివాస్,పి.మనోజ్‌కుమార్,ఎ.గోవిందరావు,యు.అశోక్,ఎం.సదాశివ రెడ్డి, కె.నరసింహులు, ఎం.రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి ఎంపికలు

నవతెలంగాణ-హనుమకొండ

హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్‌లో 2023-24 సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి జీ.అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2014 సెప్టెంబర్ 1 నుండి 2015 ఆగస్టు 31 మధ్య జన్మించిన బాల బాలికలకు 4వ తరగతిలో, 2013 సెప్టెంబర్ 1 నుండి 2014 ఆగస్టు 31 మధ్య జన్మించిన బాలబాలికలకు ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు ఎంపికలు నిర్వహించబడ తాయన్నారు. జిల్లా పరిధిలోని బాలబాలికలకు జూలై 12,13 తేదీల్లో హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6, 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ 9 అంశాల్లో పరీక్షలు నిర్వహించబడును. ఇందులో అర్హత సాధించిన బాలబాలికలను తరగతికి 10 మంది బాలురు10 మంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుంతదని వివరించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన బాలబాలికలు రాష్ట్రస్థాయిలో జూలై27న జరిగే ఎంపికలకు 26న సాయం త్రం 5 గంటల్లోపు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ నందు హాజరు కావాలన్నారు. జిల్లాస్థాయి ఎంపికలకు హాజరగు బాలబాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ, వయస్సు, స్టడీ ధ్రువీ కరణ ప త్రం, ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, 10 పాస్‌ఫోటో సైజ్ ఫోటోలు (ఒ రిజినల్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) తప్పక తీసుకు రా గ ల ర ని తెలియజేశారు.

మనఊరు-మనబడి పనులను వేగంగా పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

మనఊరు-మనబడి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మనఊరు మన బడి,మనబస్తీ మనబడి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని ఇంజనీరింగ్ ఏజెన్సీలకుసంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిఈలు, ఏఈలు, ఎంపీడీవోలు, ఎంఈఓ, ఎంఎస్‌వోలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లతో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండలాలవారిగా కలెక్టర్ సమీక్ష చేస్తూ ఇచ్చినటువంటి టైం లైన్ కీ కట్టబడి పనులన్నీ పూర్తిచేయాలని ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అందరూ ప్రతిరెండురోజులకోసారి పనులను ఖచ్చితంగా క్షేత్ర స్థాయి లో పరీక్షించాల్సిం దిగా తెలిపారు. అనంతరం ఎంపీడీఓలతో కలెక్టర్ మాట్లాడుతూ చేతి, కువృత్తుల వారికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం కోసం వచ్చిన దరఖాస్తు లను రేపటి వరకు పంపించాలన్నారు.

రాజకీయ చైతన్యంతోనే సమజంలో మార్పు : సీపీఎం





నవతెలంగాణ-కాజీపేట

రాజకీయ చైతన్యంతోనే సామాజంలో మార్పు వస్తుందని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. 49వ డివిజన్, ప్రగతినగర్ లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో బుధవారం రెండు రోజులపాటు జరిగే పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా మందసంపద హాజరై ప్రారంభించారు. అనంతరం 'అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల'పై జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య, 'మతం-మతోన్మాదం' అనే అంశంపై టి.ఉప్పలయ్య తరగతులు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మతోన్మాదం పెరిగిపోతుందన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు పోడు భూముల పట్టాల కోసం పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులకు నిరంతరం రాజకీయ విద్య అవసరమని, తరగతులతో కార్యకర్తలు పదునెక్కుతారన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరళీకరణ ఆర్థిక విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు పూనుకుంటున్నదని, మతోన్మాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు.

అనంతరం మందసంపత్ మాట్లాడుతూ రాజకీయ చైతన్యంతోనే సమాజంలో మార్పులు వస్తాయని భవిష్యత్తు కార్యాచరణ కోసం కార్యకర్తలకు తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఏఐఎస్‌ఎఫ్‌ఐ

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్స్‌లో అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు ల్యాదళ్ళ శరత్అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా బుదవారం వరంగల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి సూపరింటెండెంట్‌కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని విచ్చలవిడిగా అనుమతి లేకుండా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పేర్లు మీద వేలాది రూపాయలు విద్యార్థి తల్లిదండ్రుల నుండి పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ టై పేర్లమీద వేలాదిరూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టల్లో ప్రారంభమై నెల రోజులు దగ్గర పడుతున్న తరుణంలో కనీసం ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ అందించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ పాఠశాలకు రావలసిన పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచకపోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని అన్నారు. సంక్షేమ హాస్టల్లో రెగ్యులర్ వార్డెన్ లేకపోవడంవలన విద్యార్థుల పర్యవేక్షణ లోపించిందని అదేవిధంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు మరియు గదులు లేకపోవడం వలన విద్యార్థులు ఇరుకు గదిలో ఉంటూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని అన్నారు .

వరంగల్ జిల్లాలోని రెగ్యులర్ ఎంఈఓ లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ లోపించిందని ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామ న్నారు. ఈ కార్యక్రమంలో విపి.గౌడ్, ప్రశాంత్,వినోద్,నవీన్,శంకర్ ,రమేష్, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధీనంలో సీకేఎం కళాశాల : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్‌లోని ప్రముఖ చందాకాంతయ్య మెమోరియల్ (సీకేఎం) ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను ఇక నుంచి రాష్ట్ర ప్రభుత్వం నడపనుంది ఈ మేరకు బుధవారం అధికారిక ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెం.44 వెలువడ్డాయి. ఈ క్రమంలో కళా శాల కమిటీ ప్రతినిధులు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను క్యాంపు ఆఫీసులో బుధవారం కలుసుకున్నారు. కళాశాలను ప్రభుత్వం టేకోవర్ చేసుకునే విధంగా కృషిచేసి, ఆ మేరకు ఉత్తర్వులు వెలువడడానికి కారణమైన ఎమ్మెల్యేను కళాశాల కమిటీ శాలువాతో సత్కరించి సంతోషం ఎంఎల్ఏ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ1967లో ప్రారంభం అయిన సీకేఎం కళాశాల 1973 వరకు ప్రైవేట్ కళాశాగా కొనసాగిందనీ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని ఎయిడెడ్ కళాశాలగా మార్చిందని అన్నారు. సీఎం ఆశీస్సులతో రెండేళ్ల ప్రయత్నం ఫలించిందని కళాశాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావడానికి రెండేళ్లుగా తాను విశ్వప్రయత్నాలు చేసినట్లు వరంగల్ తూర్పుఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. కళాశాల కమిటీ తనను కలుసుకొని ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావల్సిందిగా కోరడం, అందుకు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి పలుమార్లు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలుసుకున్నట్లు తెలిపారు. కళాశాల ప్రతిష్టను ముఖ్యమంత్రికి వివరించిప్రభుత్వం టేకోవర్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అందుకు ముఖ్యమంత్రి సమ్మతించగా తగు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. తనకు సహకరించిన జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బోయినపల్లి వినోద్ కుమార్, మధుసూదనా చారి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.కష్ణమూర్తి, కమిటీ మెంబర్ చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ధర్మారెడ్డి, లైబ్రేరియన్ ఎస్.అనిల్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల నిర్వీర్యానికి ప్రభుత్వయత్నం

నవతెలంగాణ-హన్మకొండ



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆ ప్రయత్నాలను తిప్పికొడతామని పీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి. బుధవారం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, టీచర్ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ డిఇఓ కార్యాలయం ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యను నిర్వీర్యం చేసేదిశగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న ఏ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన సమస్యల వలయంగా మారిందన్నారు. విద్యార్థులకు కనీస అవసరాలు అయినా తాగునీరు, మరుగుదొడ్లు లేవన్నారు. కొన్ని పాఠశాలల్లోఅయితే పాఠ్య పుస్తకాలు చదువు చెప్పడానికి టీచర్లులేని పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నిస్తుందని దీని వెనక పెద్దకుట్ర దాగి ఉందన్నారు. పాఠశాలలు అభివృద్ధి చేయకుండా ఉంటే విద్యార్థులు రారు కాబట్టి విద్యార్థులు లేరుఅని చెప్పి పాఠశాలలు మూసివేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.

పాఠశాల విద్యకు ఎంతో అవసరమైన డీఈవో , ఎంఈఓ టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా ఖాళీగా ఉంచుతుంది అన్నారు. ఇప్పటికైనా వెంటనే డీఈవో , ఎంఈఓ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని లేదంటే పెద్దఎత్తున ఐక్య ఉద్యమాలు చేసి కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్ యాదవ్,జిల్లా సమితి సభ్యులు, కుశాల్, సురేష్, అనిల్ ప్రశాంత్, కుమార్ పవన్ శివ, పిడిఎస్‌యు నాయకులు రంజిత్ శివ, మహేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో పోలకమ్మ చెరువు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్మిస్తున్న సిసి డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మిషన్ భగిరథ పైపు లైన్ వర్షపు నీరు వెళ్ళడానికి మోరీలు నిర్మాణం గురించి బుధవారం ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ జీవన్, ఏ ఈ వెంకటేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు వారికి నిర్మాణ పనులగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అధికారులు



నవతెలంగాణ-మట్టెవాడ

15 రోజులపాటు అంగరంగ వైభవంగా ఓరుగల్లు భద్రకాళి ఆలయంలో అమ్మవారి శాకాంబరి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ అధికారులు బుధవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎస్పీజీ బందంలో సిటీ పోలీస్ కమిషనర్ వి రంగనాథ్ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి శేషు భారతి , ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభా గణపతిని దర్శించుకున్న అనంతరం అధికారులు అమ్మవారి ఆలయంలోకి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ మండపంలో ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో అధికారులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ విజయ్, పురోహితులు నాగరాజు , రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని వరంగల్ పర్యటనను అడ్డుకుంటాం

డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుల జీవితాల్లో వెలుగులు వచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయి అని భావించిన దళితులు మోసపోయారని దళిత హ క్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ అన్నారు. బుధవారం శివనగర్‌లోని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి పార్టీ కార్యాలయం తమ్మెర భవనంలో జిల్లాప్రధాన కార్యదర్శి జన్ను రవితో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఆర్టికల్ 13 ప్రకారం తెలంగాణ రాష్ట్రం స్థలం కేటాయిస్తే ఆరు నెలలో రైల్వే కోచ్ ఫ్యాక్టరి నిర్మిస్తామని పార్లమెంట్ సాక్షిగా జీ ఓ ఇచ్చి కోచ్ ఫ్యాక్టరీనీ పక్కన పెట్టారని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగు జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని అప్పటి ప్రభుత్వం చెప్పగా వాటిని పట్టించుకోలేదన్నారు. వచ్చే ఆరు నెలల్లో ఎలక్షన్స్ వస్తున్నవి కాబట్టి కంటి తుడుపు చర్యగా రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్‌కు శంకుస్థాపన కు ఈనెల 8న వరంగల్ జిల్లాకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి మోదీరైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమపైస్పష్టమైన వైఖరి తెలుపకుండా వస్తున్న మోదీ ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఖిలావరంగల్ మండల అధ్యక్షులు జన్ను రాజు ,ప్రధాన కార్యదర్శి రాచర్ల రాజేందర్, వరంగల్ మండల అధ్యక్షులు దేవరాజు, కార్యదర్శి జన్ను శంకర్, గీసుగొండ మండల అధ్యక్షులు సిలివేరురాజేష్, కార్యదర్శిబాణాల మహేష్, వరంగల్ మండల సహాయ కార్యదర్శి జన్ను హరిబాబులు పాల్గొన్నారు.

నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేటలో మెడికల్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. గురువారం తెలంగాణ అమరవీరుల స్థూపం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి సీఎంకేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మెడికల్ కళాశాల మంజూరు చేయడం హర్షం వ్యక్తంచేశారు.

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గాన్ని మెడికల్ హబ్‌గా తీర్చి దిద్దడానికి విశేషకృషి చేస్తున్నారని తెలిపారు.జిల్లా ఆసుపత్రితో పాటు మెడికల్ కళాశాల మంజూరు చేయ డం పట్ల సీఎం కేసీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ గుంటి రజనీకిషన్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నామాల సత్యనారాయణ, నాగిశెట్టి ప్రసాద్, మండల శ్రీనివాస్, కోమండ్ల గోపాల్ రెడ్డి, గోనె యువ రాజు, పీఏసీఎస్ చైర్మన్లు చెట్టుపల్లి మురళీధర్, మురాల మో హన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

పెండింగ్ సమస్యల పరిష్కారం, కనీస వేతనాలకై జిపి కార్మికుల పోరాటంపై ప్రభుత్వ స్పందించకపోవడంతో కార్మికులు సమ్మెకు సై అంటున్నారు. ప్రభుత్వం కార్మికుల పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారంకై పలుమార్లు ధర్నాలు, సమ్మెలు చేసే విన్నవించిన ఏళ్లకాలంగా ప్రభుత్వం పరిష్కరిస్తామని చెబుతూ కాలం వెళ్ళదిస్తుందని ఇకపై సమస్యల పరిష్కార సాధన లక్ష్యంగా నేటి గురువారం నుంచి సమ్మెకు దిగుతున్నట్లు జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రెడ్లవాడ, పిట్టకాల్ బోడు తండా, మహబూబ్ నాయక్ తండతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సమ్మె నోటీసులిచ్చారు. భూక్యా నరేష్ మాట్లాడుతూ మండలంలో గ్రామపం చాయతీ కార్మికులం దరూ నేటి నుంచి సమ్మెకు దిగుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లైన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు, కనీస వేతనము రూ.19వేలు ఇవ్వాలని, ఏళ్ళకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోశాధికారి బర్ల రాజు, గుగులోతు రవి, భూక్య జంపన్న, అనిల్, శ్రీను, నాగమణి, వీరాచారి, రాకేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మేదరి కులస్థులకు.. మొదటి ప్రాధాన్యతనివ్వాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులవృత్తులకు చేయూతనందించే రూ. లక్ష రుణం మంజూరు ప్రక్రియలో మొదట ప్రాధాన్యత మేదరి కులస్థులకు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందించారు. ఈమేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు నీలం సుధాకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సునీల్, తుమ్మల నర్సింహులు, యాకుబ్, క్రిష్ణమూర్తి, భిక్షపతి, సాంబ మూర్తి, నీలం సుజాత సుధాకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా.. అల్లం నాగేశ్వరరావు నియామకం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా అల్లం నాగేశ్వరరావును నియమిస్తూ మంగళవారం రాత్రి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మండల అధ్యక్ష పదవికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, టీపీసీసీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ కేంద్రమంత్రి వర్యులు ప్రోరిక బలరాం నాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్ రెడ్డి, జిల్లా నాయకులు మురళి నాయక్, పీసీసీ మెంబర్ దస్రు నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, బండారు వెంకన్న, గంట సంజీవ్ రెడ్డి, బండారు దయాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సారథ్యంలో మానుకోట గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే



నవతెలంగాణ-గార్ల

ఉత్తమ బోధనలతో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా ఆదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని బంజారా సేవా సమితి రెసిడెన్షియల్ పాఠశాలను బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యార్థుల బోధనా తరగతుల గురించి అధికారులను, విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరీక్షించి వారిని అభినందించారు. విద్యార్థులు మానసికంగా ధృఢంగా ఉండేందుకు చదువుతోపాటు ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచించారు. ఇండోర్ గేమ్స్ కు సంబంధించిన ఆట వస్తువులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.అనంతరం భోజనశాలను, డార్మిమిటరీలను పరిశీలించారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని, వర్షాకాలం దృష్ట్యా దోమ తెరలను పెట్టించాలని, అవసరమైన గాలి, వెలుతురు ఉండేలా చూడాలని, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. 130 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఎంత మంది సిబ్బంది ఉన్నారో హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. డిజిటల్ తరగతులను పరిశీలించి ఆన్ లైన్ సిలబస్‌ను అందుబాటులో ఉండాలని సూచించారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ రైతు సంఘం..
జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్

నవతెలంగాణ-జనగామ



పట్టు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పట్టుపురుగుల కేంద్రంలో బుధవారం జనగామ పట్టుగుళ్ల విక్రయ కేంద్రం కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ పట్టుగూళ్లకు క్వింటాకు రూ. 80వేలు ఇవ్వాలని, 2018 నుండి పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ తక్షణమే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రేడర్స్ కొనుగోలు చేసిన వెంటనే రైతులకు డబ్బులు ఇవ్వాలన్నారు.

ఇన్నోవేటర్ దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన యువకులు, గ్రామీణులు, గృహిణులు, పారిశ్రామికవేత్తలు విద్యార్థిని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఇంటింటా ఇన్నోవేటర్ అనే నూతన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈకార్యక్రమం రూపొందించబడినదని జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు ఫోటోలు, రెండు నిమిషాల వీడియో, వారి పూర్తి వివరాలు, (ఆవిష్కరణ పేరు, వయసు, వృత్తి, మండలం,మొబైల్ నెంబర్, గ్రామం పేరు) ఆగస్టు 5వ తేదీలోగా 9100678543 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపవలెను. ఎంపిక చేయబడిన ప్రదర్శనలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రదర్శించబడునని పేర్కొన్నారు. అట్టి ప్రాజెక్ట్ కి కావలసిన ఆర్థిక సహకారం, మెంటార్ షిప్ టీఎస్‌ఐసీ ద్వారా ఏర్పాటు చేయబడుతుందని ఇతర వివరాలకు జిల్లా సైన్స్‌అధికారి బి.అప్పారావును 9849598281 మొబైల్‌లో సంప్రదించాలని తెలిపారు.

పాఠశాలలను తనిఖీ చేసిన నోడల్ ఆఫీసర్

నవతెలంగాణ-నర్సింహులపేట



మండల నోడల్ ఆఫీసర్ టి.శ్రీలత ఆకస్మికంగా వివిధ పాఠశాలలను బుధవారం మధ్యాహ్నం సందర్శించడం జరిగింది. ఈసందర్భనలో ప్రాథమికోన్నత పాఠశాల కౌసల్యదేవిపల్లి , ప్రాథమికోన్నత పాఠశాల బొజ్జన్నపేట పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు శాతాన్ని , అడ్మిషన్ రిజిస్టర్‌లను పరిశీలించడం జరిగింది. "పఠనకార్యక్రమం"ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆమె అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈసందర్భనలో సీఆర్పీ శేషుకుమార్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, నరేష్, కృష్ణ , తిరుపతి, అనూష తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పోరాటం ప్రజాస్వామిక హక్కు

మానుకోట ' నాయక్' లు బీఆర్ ఎస్ ద్రోహులు..
మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు
సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాస్వామ్య దేశంలో పోరాటం ప్రజల హక్కు అని ప్రశ్నిస్తే కేసులు పెట్టి అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి జైలుకు పంపిస్తారా, అర్ధరాత్రి మహిళలను పోలీస్ స్టేషన్‌లోపెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా, మానుకోట పోలీస్ యంత్రాంగానికి మానవత్వం లేదా అని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రశ్నించారు. మహబూబాబాద్ పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసెలపై పోలీసులు దాష్టికం చేసి దళిత గిరిజన మహిళలపై దాడులు చేసి అరెస్ట్ చేసి పోలీస స్టేషన్‌లో అర్ధరాత్రి మహిళలపై చిత్రహింసలు ప్రయోగించి జైలుకు పంపిన ఘటనపై సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. బుధవారం మానుకోట సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ ఉద్యమ పార్టీలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఇళ్లస్థలాలు ఇస్తానని ప్రకటించారని, తెలంగాణ వ్యాప్తంగా కోటి ఇళ్లస్థలాలు పంచుతానని హామీ ఇచ్చారన్నారు మానుకోటలో ఉన్న ప్రభుత్వ స్థలాలను భూములను రియల్ ఎస్టేట్ గద్దలు ఆక్రమించుకుంటున్నారని, భవిష్యత్తులో పేదలకు నిలువ నీడ లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు దాంతో కడుపు మండిన పేదలు ఆశలు ఆవిరై మహబూబాబాద్ పట్టణంలోని కురవి రహదారి పక్కన ఉన్న 255 సర్వే నెంబర్లలో ఉన్న భూములలో స్వచ్ఛందంగా వచ్చి గుడిసెలు వేసుకున్నారన్నారు. వారుసీపీఎం పార్టీకి చెందిన కార్యకర్తలు కాదని వారంతా పేదలని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకున్నారన్నారు వారి న్యాయమైన ప్రజాస్వామ్య పోరాటానికి సీపీఎం అండగా ఉందన్నారు అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కళ్ళు మండిపోయి పేదలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికి పోలీసు రెవెన్యూ మున్సిపల్ యంత్రాంగంతో పాటు యూనిఫాం శాఖల అధికారులందరూ ఐదు సార్లు దాడి చేశారని మళ్లీ ఆరోసారి దాడి చేసి మహిళలను చూడకుండా లాఠీచార్జీ చేసి మహిళలను చితకబాదారన్నారు. పేదలు ఎంతో సంయమనం పాటించారని, పేదలు వేసిన గుడిసెలను పోలీసులు వచ్చి ఇష్టారాజ్యాంగ కూల్చి వేస్తుండగా కాళ్ల వేళ్ళ పడ్డారని, బ్రతిమలాడుకున్నారని అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారన్నారు. ఈక్రమంలో చెట్ల చాటున ఉన్న రియల్ ఎస్టేట్ గూండాలు అసాంఘిక శక్తులు పోలీసులతో రాళ్ల విసిరారని పేదలపై దాడులకు పోలీసులను ఉసిగొలిపారన్నారు. పోలీసులు వాస్తవాలు తెలుసుకోకుండా ఆవేశంతో మహిళలపై విరుచుకుపడ్డారన్నారు. పోలీసు దెబ్బలకు సొమ్మసిల్లి పడిపోయిన మహిళలను లాక్కెళ్ళి డీసీఎంలలో వేసి అరెస్టు చేశారన్నారు. వాస్తవంగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మానుకోట బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని, మానుకోట నాయకులు తెలంగాణ ద్రోహులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు సీపీఎం సైద్ధాంతిక పార్టీ అని, పోలీసులపై దాడులు ప్రతి దాడులు చేయడం మా విధానం కాదన్నారు. రియల్ఎస్టేట్, ఆక్రమణదారుల ఉన్న భూములను పేదలు ఆక్రమించుకోవడం సహించలేని రియల్ ఎస్టేట్ గూండాలు పోలీసులను తప్పుదోవ పట్టించి దాడులకు ఉసిగొలుపుతున్నారన్నారు. పట్టణస్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల పేరుతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారని విమర్శించారు మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా శాంతియుతంగా భూపోరాటం చేస్తుండగా రియల్ ఎస్టేట్ గుండాలు, పోలీసులు రెచ్చగొడుతున్నారన్నారు. పోలీసుల పనితీరు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందన్నారు. బీఆంఎస్ పార్టీకి చెందిన నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలను, ఆశయాలను పట్టించుకోకుండా పేదలపై గుండాగిరి ప్రయోగిస్తున్నారన్నారు. పోలీసులకు పేదలకు మధ్య జరిగిన భావాజాల పోరాటాన్ని ప్రజా ప్రతినిధులు తప్పుదోవ పట్టించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. పేదల గుడిసెల పోరాటాన్ని రావణకాష్టంగా మార్చి చలి గాచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. పేద మహిళలపై లాఠీచార్జి చేసి చిత్రహింసలు పెట్టిన అధికార యంత్రాంగంపై అవసరమైతే మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు చేస్తామన్నారు. వాస్తవంగా కమ్యూనిస్టు పార్టీలు పుట్టిన నాటి నుంచి పేదలకు గుడిసెలు వేసిన చరిత్ర ఉందన్నారు. ఆ గుడిసెలకే తెలంగాణ ప్రభుత్వం 58, 59 జీవోలు తీసుకొచ్చి రెగ్యులర్ చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పేదల భూమి కోసం పోరాటం చేస్తున్నారని, పోరాటం రాజ్యాంగ హక్కు అని శ్రీనివాస్ అన్నారు తెలంగాణ వ్యాప్తంగా 26 జిల్లాలలో లక్ష మంది పేదలు గుడిసెలు వేసుకున్నారన్నారు. వరంగల్‌లో మూడు కేంద్రాలలో 11 నెలలుగా భూ పోరాటం కొనసాగుతుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా మానుకోట అధికార యంత్రాంగం అత్యుత్సాహంతో దాడులు, దౌర్జన్యాలు చేస్తూ పేదలను అణచివేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి నిజమైన శత్రువులు మానుకోట నాయకులన్నారు. సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సువర్ణపు సోమయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ చుట్టూ ఉన్న 5000 ఎకరాల ప్రభుత్వ భూమిని వెలికి తీయాలని డిమాండ్ చేశారు. దళిత గిరిజనులకు ఎంత భూమిని కేటాయించారో అధికార యంత్రాంగం ప్రకటించాలని తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలో అభివృద్ధి పేరుతో మెడికల్, ఇంజనీరింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్, కాలేజీల పేరుతో పార్కులు వైకుంఠధామాల పేరుతో గిరిజనుల భూములు లాక్కుంటున్నారని విమర్శించారు. భూమి లాక్కోవడాన్ని అడ్డుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు అక్రమకేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని విమర్శించారు. గిరిజనుల భూములు లాక్కున్న ప్రభుత్వం వారికి వెంటనే పరిహారం చేయాలని లేదంటే భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ లేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అల్వాల వీరన్నలు పాల్గొన్నారు.

సీపీఎం కార్యకర్త వేల్పుల రమీల మృతి

వేల్పుల రమీల మరణం ..
సీపీఎం పట్టణ పార్టీకి విషాదం.. తీరని లోటు
సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతరావు నగర్ సీపీఎం పార్టీ శాఖ సభ్యురాలు, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు వేల్పుల రమీల(50) గుండెపోటుతో మంగళవారం రాత్రి మతి చెందారు. ఈ వార్త తెలవగానే పార్టీ నాయకత్వం హుటాహుటిన వెళ్లి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి ముందుగా పూలమాలలు వేసి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సుత్తి కొడవలి నక్షత్రం అరుణ పతా కాన్ని జెండాను కప్పి ఘనమైన నివాళి అర్పించారు. ఈసందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వేల్పుల రమీల కార్మికుల కోసం కూలీల కోసం మహిళల కోసం, కష్టజీవుల సమస్యల కోసం పోరాడిందన్నారు. అదేవిధంగా సీపీఎం పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలిగా, మహిళా సంఘం పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ ఒక మిలిటెంట్ నాయకురాలుగా ఎదిగిందని కొనియాడారు ఆమె ఆశయాన్ని మనమందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య. ఆకుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. కుర్ర మహేష్. పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల, పట్టణ నాయకత్వం అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, రావుల రాజు, పాల బిందెల మల్లయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, బానోతు వెంకన్న, మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుర్ణపు సావిత్ర, . చాగంటి భాగ్యమ్మ, శాఖ కార్యదర్శి బేతమల్ల విజయ, వీరనేని సుధాకర్, తేలూరి వీరభద్రం, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నిరుపేద ప్రజలకు ప్రభుత్వం అండ: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ- జనగామ



పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్‌ఓసి ఆర్థిక చేయూత అందజేస్తూ ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం జనగామ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం జనగామ పట్టణం ధర్మకంచకు చెందిన మిద్దెపాక జామున వింత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. చికిత్స కోసం డబ్బులు లేని విషయాన్ని బీఆర్ఎస్ నాయకుడు పానుగంటి ప్రవీణ్ ద్వారా తెలుసుకున్న ముత్తిరెడ్డి స్వయంగా సీఎం కేసీఆర్‌తో మాట్లాడి రూ. 2.5 లక్షల ఎల్‌ఓసీ రూపంలో ప్రొసీడింగ్స్‌ను జామున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల బాగోగులు కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆపత్కాలంలో బాధితులు వారి కుటుంబసభ్యులు ఎవరైనా క్యాంపు కార్యాలయంలో కాని, స్వయంగా అయిన సంప్రదించాలని ఆయన సూచించారు. సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపుతూ వీలైనంత త్వరగా బాధితులకు చెక్కులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా పేదప్రజలకు సేవ చేస్తున్న పానుగంటి ప్రవీణ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉడుగుల సాగర్, సుంచు సత్యమూర్తి, పులిసాయి కృష్ణ, చెన్నోజు పూర్ణశేఖర్, దారం శ్రీను, దేవునూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించిన నేపథ్యంలో సొంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు రూ. 3లక్షల ఆర్థిక సాయం చేయనున్న క్రమంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి డివిజన్ కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జఫర్‌ఘడ్, రఘునాథ్‌పల్లి, లింగాలఘనపూర్, ధర్మసాగర్, వెలేరు మండలాల తహశీల్దార్లతో గృహలక్ష్మి పథకం, రెండు పడక గదుల కోసం ప్రభుత్వ భూముల గుర్తింపు, గ్రామ సభల నిర్వహణ లబ్ధిదారుల ఎంపిక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పలు సలహాలు, సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కె.క్రిష్ణవేణి, తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ

జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య

నవెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎన్నికలసంఘం నిబంధనలు, ఆదేశాల మేరకు గత నెల 24 నుండి జులై 4 వరకు 11 రోజులు ఎలక్ట్రా నిక్ ఓటింగ్ మిషన్‌ల మొదటి స్థాయి తనిఖీ, మాక్ పోలింగ్ జిల్లా లోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని 587 పోలింగ్ బూత్‌లకు సంబం ధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ పేట్ల తనిఖీ జూన్ 24న ప్రారంభమైందని, ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇంజనీర్లు, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా ఉప ఎన్నికల అధికారి ప్రపోజల్ సమక్షంలో నిర్వహించామని చెప్పారు. ఈతనిఖీల్లో ఈసీఐఎల్ కు చెందిన 15 మంది ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది 50 మంది, కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షకులు, నవీన్‌లు తనిఖీల ప్రక్రియను పరిశీలించారన్నారు. ఈతనిఖీల అనంతరము ఈవీఎంలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచామని వివరించారు.

ఈతనిఖీల్లో బీఆర్ఎస్ నుండి రావెల రవి, బిజెపి నుండి బొట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ బుచ్చిరెడ్డి, టిడిపి అజయ్, వైఎస్ఆర్సిపి వెంకట్‌రెడ్డి, సీపీఎం జోగు ప్రకాష్, సీపీఐ సోమయ్య, బీఎస్పి కుమార్, ఎన్నికల పర్యవేక్షకులు రవీందర్, డీటీ శంకర్‌లు పాల్గొన్నారు.

జీపీ ట్రాక్టర్ కింద పడి పసి బాలుడు మృతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో బుధవారం ఉదయం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వర్షం కారణంగా స్టార్ట్ కాకపోవడంతో ట్రాక్టర్ కొందరు నెడుతుండగా అక్కడే ఉన్న ఎం.హేమంత్‌కుమార్ అనే ఏడాదిన్నర బాలుడు ట్రాక్టర్ చక్రం కింద పడి మృతి చెందాడు. తాత నరసయ్య హేమంతుని ఎత్తుకోగా ట్రాక్టర్ స్టార్ట్ కాకపోవడంతో హేమంత్‌ను కిందకు దించి తాత నరసయ్యతో పాటు తండ్రి అయిలయ్య ట్రాక్టర్‌ను నెట్టగా ముందుకు వెళ్లిన ట్రాక్టర్ ఒక్కసారిగా వెనుకకు రావడంతో అక్కడే ఉన్న హేమంత్ ట్రాక్టర్ కిందపడి దుర్మరణం పాలుకావడంతో "నీ చావు కోసమే ట్రాక్టర్ నెట్టినామా బిడ్డ అంటూ" కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిక్లీతండాకు చెందిన భూక్య సోనా తన కూతురు సరోజ ను బయ్యారం మండలం మిర్యాల పెంటకు చెందిన హరిసింగ్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. కొన్నాళ్ల పాటు వీరి సంసారం సాఫీగా సాగిందని ఇటీవల ఇరువురు మధ్యన విభేదాలు రావడంతో గత 18 నెలలు గా సరోజ పిక్లీతండాలోని తన పుట్టింట్లో ఉంటుంది. కాగా సరోజ ఈనెల 2వ తేదీ నుండి ఇంటి వద్ద కనిపించడం లేదని సోనా స్థానిక పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్స్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

మండల ట్రాక్టర్ డ్రైవర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం మండలంలోని వేజెళ్ళ సైదులురావు భవనంలో బానోతు మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటియూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నంబూరి మధులు పాల్గొని మాట్లాడుతూ..పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక వేతనాలు పెరగవలసి ఉన్నందున గత రెండు సంవత్సరాల క్రితం చేసుకున్న వేతనాల ఒప్పందం కాలం పూర్తి అయినందున ప్రస్తుతం వేతనాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని వారు వివరించారు. అందులో భాగంగా నూతన కమిటీని ఎన్నిక చేసుకోవడం జరిగిందని, మండల అధ్యక్షులుగా బి.మోహన్, ఉపాధ్యక్షులుగా రేపాల నరసింహారావు, కార్యదర్శిగా ఎం.దాస్య, సహాయ కార్యదర్శిగా సాయిలు, శ్రీను, కిషన్, కోశాధికారిగా రాజేష్, సభ్యులు జంపయ్య, మహేందర్, భాస్కర్, శంకర్, గ్రూపుల గణేష్, లక్ష్మయ్య, సురేష్, కోటిలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌కే యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోట అర్బన్ కాంగ్రెస్ పార్టీ.. అధ్యక్షునిగా ఘనపురపు అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఘనపురం అంజయ్య మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాలు జారీ చేశారు. అంజయ్యను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ప్రముఖ వ్యాపారి గణపురం అంజయ్య గత మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట ప్రారంభం నుంచి ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా పనిచేశారు. బీసీ నేతలకు వెన్నుదన్నుగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బీసీ వర్గంలో వ్యాపార వర్గాలలో అంజయ్యకు గట్టిపట్టు ఉంది. ఈసందర్భంగా ఘనపురపు అందజయ్య మాట్లాడుతూ.. తన ఎన్నికకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీని అగ్రస్థానంలో నిలిపేందుకు విశేషంగా కృషి చేస్తానన్నారు.

పారిశుద్ధ్య వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య వాహనాల పార్కింగ్ స్టాండ్ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిలు పరిశీలించారు బుధవారం మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న స్టాండింగ్ వాహనాలు పరికరాల భద్రత కోసం చర్యలు చేపట్టాలని, అలాగే నీరు నిల్వ లేకుండా ఉండే విధంగా పరిశుభ్రత పనులు చేపట్టాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం సూర్య థియేటర్ సమీపంలో నిర్మించిన షెడ్‌ను మున్సిపాలిటీ అవసరాల కోసం ఉపయోగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పట్టణంలో కలెక్టోరేట్ సమీపంలో నూకల రామచంద్రారెడ్డి విగ్రహపార్క్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు అనంతరం 24 వార్డుల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మారినేని వెంకన్న, డీఈ ఉపేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో .. అధిక ఫీజులను నియంత్రించాలి

సీపీఎం రైతుకూలీ సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను తీసుకుంటున్న యాజమాన్యాలపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని ఫీజులను నియంత్రించాలని సీపీఎం రైతు కూలీ మండల సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ. ప్రైవేటు స్కూళ్లలో వివిధ రకాల పేర్లతో టై, బెల్టు, స్టేషన్ స్టేషనరీ, బుక్స్ ఇతర రకరకాల పేర్లతో రూ.లక్షలలో విద్యార్థులను తల్లిదండ్రులను వేధిస్తూ ముక్కులు పిండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై తక్షణమే ప్రభుత్వ అధికారులు విచారణ జరిపించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్‌గా భూపతి తిరుపతి నియామకం

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రానికి చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి భూపతి తిరుపతిని ములుగు అసె ంబ్లీ కో కన్వీనర్‌గా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి నియ మించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు వాసం మునీందర్ బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో తెలిపారు. ఈ సంద ర్భంగా తిరుపతి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి నాపై మరిన్ని బాధ్యతలు అప్పగించినందుకు మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, చింతలపూడి భాస్కర్ రెడ్డి, గాజుల కృష్ణ, రమేష్, మహేందర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, ములుగు అసెంబ్లీలోని అన్ని మండల కమిటీలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. చెప్పారు. తఇకముందు లాగే సేవలందిస్తానన్నారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన నాన బోయిన చేరాలు ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చికిత్స ఖర్చులనిమిత్తం ముందస్తుగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసీని సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, గోగుల వీరారెడ్డి, బొల్లు సమ్మిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ గుండు రాము పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
గురువారం 6 జూలై 2023

డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా నాయకులు మారేపల్లి మనోజ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెబుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అభివృద్ధితోపాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రామ గ్రామాన జిమ్ సెంటర్లు, విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేశామని ప్రగల్భాలు పలుకుతోందని, ఇప్పటివరకు ఏ ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. అభివృద్ధితోపాటు యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ సమన్వయ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఎల్కతుర్తి

సుందరయ్య నగర్ కాలనీ సెంటర్లో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, గుమ్మడి రాజుల రాములు, ఈ సమన్వయ కమిటీ కన్వీనర్‌గా లోకిని స్వరూప, అధ్యక్షుడిగా శనిగరపు రాజయ్య, ఉపాధ్యక్షుడిగా వీరవంక రమేష్‌చారిని ఎన్నుకోవడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులుగా అంబాల మమత, ముద్ర కోళ్ల యాదగిరి, జంగం సరోజ, దుంపేటి అరుణ, గొర్లెరాజు, ముద్రకోల వెంకటేష్, సిఐటియు సభ్యులుగా వీణవంక రమేష్‌చారి, కోటారి ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, ఎండి కాజా, లోకిని తిరుపతి, రైతుసంఘం సభ్యులుగా వేణు స్వామి షణ్ముఖం, అన్న రాజ్ కుమార్, సుమలత, చొప్పదండి సుమలత, వంగ లలితను, ఎన్నుకోవడం జరిగింది.

ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.1,80,500ల విలువైన చెక్కులను హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. ప్రజల కోసం పనిచేసేవారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత రమేష్, ఉప సర్పంచ్ కోటి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం రోళ్లకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లూనావత్ మంగ్య నాయక్ తండ్రి లూనావత్ ఈర్యా నాయక్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వడ్లకొండ రోల్లకల్ నారాయణపురం గ్రామాల ఎంపీటీసీ అక్కి రేవతి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, పర్వతగిరి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కట్ల శ్రీనివాస్, నారాయణపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల అశోక్, గ్రామ పార్టీ కోఆర్డినేటర్ కొత్తరాం రవి, సంకినేని రాజు, యూత్ ప్రెసిడెంట్ ధనుంజయ్, ప్రశాంత్, శ్రీకాంత్, మోహన్, నవీన్, వినయ్, రాకీ, శ్రీకాంత్, మద్ది లక్ష్మణ్, లూనావత్ శ్రీనివాస్, భిక్ష నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల ఉపేందర్ లు పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో డా. బి.ఆర్ అంబేద్కర్ నడిపిన ఉద్యమం తరువాత అతి పెద్ద సామాజిక ఉద్యమం మంద కృష్ణ మాదిగ నడుపుతున్న దండోరా ఉద్యమం మాత్రమే అని అన్నారు. మాదిగలకు ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని, గుర్తింపును తీసుకొచ్చింది ఎమ్మార్పీఎస్ జెండాను జూలై 7 న ప్రతి గ్రామంలో ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ 29 వ ఆవిర్భావ మహాసభను జూలై 7 న సాయంత్రం 5 గంటలకు వరంగల్ నగరంలోని ఓ సిటీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న నేపథ్యంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు జిల్లా దర్శయ్య, జిల్లా నాయకులు గోలి సుధాకర్, జనగామ జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్, మండల నాయకులు తాళ్ల రమేష్, బొట్ల కనుకరాజు, హర్షం చర్ల స్వామి, జిల్లా యాకయ్య, బిర్రు గోపాల్, వల్లందాసు రంగయ్య, నర్సయ్య రవీందర్, పసుల కుమార్, జన్ను మోహన్, దబ్బెట వెంకటయ్య, గోపన్న, సందీప్, రాజశేఖర్, మహేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

సుమతి రెడ్డిలో సర్వర్ అడ్మినిస్ట్రేషన్ పై సదస్సు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంత సాగర్ సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సర్వర్ అడ్మినిస్ట్రేషన్ పై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఐ ట్రిపుల్ ఈ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సర్వర్ అడ్మినిస్ట్రేషన్ అంశం పై జరిగిన అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్, బ్రాంచ్ కౌన్సిలర్ డాక్టర్ ఎ. రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్ఫ్రా స్ట్రక్చర్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ అరుణ్ పరాసర మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో డాటా స్టోరేజ్, క్లౌడ్ యొక్క ప్రాధాన్యత ఉందని చెప్పారు. సర్వర్ అడ్మినిస్ట్రేషన్ యొక్క విధి విధానాలు, మైక్రోసాఫ్ట్ అజ్యూర్ యొక్క క్లౌడ్ అవకాశాలను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఈ.సుదర్శన్, డాక్టర్ కె.మహేందర్, ఏవో వేణుగోపాల స్వామి, కార్యక్రమ కో-ఆర్డినేటర్, బ్రాంచ్ అడ్వైజర్ మాల రాము, విద్యార్థి సమన్వయకులు మనస్విని, వర్షిత, అక్షిత, తన్వి, మయూఖ, సిరి, భవాని, శివప్రియ, నిఖిత, అధ్యాపకులు పాటు వివిధ విభాగాల విద్యార్థినులు పాల్గొన్నారు.

సాక్ష్యాధారాలు లేనందునే కేసునమోదు చేయలేదు

నవతెలంగాణ-ధర్మసాగర్

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పై సర్పంచ్ నవ్య ఇచ్చిన కేసు ఫిర్యాదు పైతగిన సాక్ష్యాధారాలు లేనందున కేసు నమోదు చేయలేదని స్థానిక సీఐ ఒంటేరు రమేష్ తెలిపారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పైన మండలంలోని జానకీపురం సర్పంచ్ కురుసపల్లి నవ్య తన పైన అనుచిత వ్యాఖ్యలు చేశారని గత కొద్దిరోజుల కింద ఫిర్యాదు చేశారన్నారు. సర్పంచ్ గారికి ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడంపై నోటీస్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గారు మీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్ష్యాధారాలు చూపించాలని, దాని ఆధారంగానే కేసు నమోదు చేస్తామని ఆమెను కోరడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు సర్పంచ్ నవ్యనుంచి సాక్ష్యాధారాలను చూపించనందున ఎమ్మెల్యే గారిపై ఇచ్చిన ఫిర్యాదును ఇప్పటివరకు కేసుగా నమోదు చేయలేదని చేవావానికి సమాధానం ఇచ్చారు.

ఆమె ఫిర్యాదు పై వాస్తవాలు లేనందునని మేము ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని స్పష్టం చేశారు.

పార్టీ కోసం పనిచేసే ప్రతీఒక్కరికి గుర్తింపు : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-సంగెం

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం గీసుగొండ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ యువ నాయకులు భూక్యా వెంకన్న, గుగులోత్ కమల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి గుండెల్లో కేసీఆర్ ఉంటారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఏ ఇతర రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మండల పార్టీ అధ్యక్షుడు వీరగోని రాజ్ కుమార్, సర్పంచ్ అంకతి నాగేశ్వరరావు, నాయకులు కొండా రాజా, చల్లా వేణు గోపాల్, కక్కెర్ల రెడ్డి మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఆరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం పర్వతగిరి మండల ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వతగిరి మండల పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులు మరియు ఇంకా చేపట్టాల్సిన పనులపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో చర్చించారు. అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వీలైనంత తొందరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. నియోజకవర్గంలో గ్రామాలు, డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాలను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దు తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రతినిత్యం కృషి చేస్తున్నామని వెల్లడించారు.

బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మండలంలోని దౌలత్ నగర్ పరిధిలో 1 కోటి రూపాయలతో బాజు తండా నుండి బుక్కతండా వరకు నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్ శంకుస్థాపన చేశారు అనంతరం 12 లక్షలతో నిర్మించిన వైకుంఠ ధామాన్ని ఆయన ప్రారంభించారు. దౌలత్‌నగర్ గ్రామానికి ఇప్పటివరకు అభివృద్ధి సంక్షేమం కోసం రూ.17.18 కోట్లు ఖర్చు చేశామని రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మండలం లోని పలు గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 9 లక్షల 08 వేల రూపాయల విలువ గల చెక్కులను బుధవారం పర్వతగిరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అందజేశారు.

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మండలం లోని అనంతారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బీ ఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.15 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్ ఎమ్మెల్యే రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, వైస్ ఎంపీపీ ఏరబెల్లి రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ చక్రాల సంతోష్ కుమార్ తహసీల్దార్ కోమి అబ్బాస్ ఇన్‌చార్జి ఎంపీడీవో సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు, ఎంపీటీసీ మాదుగుల రాజు, సొసైటీ చైర్మన్ లు మనోజ్ కుమార్ దేవేందర్, ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ జలేందర్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ లు ఏనుగంటి రవి రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు



నవతెలంగాణ- వర్ధన్నపేట

ఉపాధ్యాయుల వర్తిపరమైన సమస్యలను పరిష్కరించడంలో అలుపెరుగని అకుంఠిత దీక్షతో మొక్కవోని పట్టుదలతో అహర్నిశలు కృషి చేస్తూ అన్ని యాజమాన్య ఉపాధ్యాయులతో కలిసి ముందుకు సాగుతూ ఆపదలో కష్టాలలో ఉన్న ఉపాధ్యాయులను వారి కుటుంబాలను ఆదుకోవడంలో ముందు వరుసలో ఉండే ఏకైక సంఘం పిఆర్‌టియు టిఎస్ సంఘం అని రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద కేజీబీవీలో పిజిసిఆర్టీగా పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు విజయ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి చెంది మొదలగా రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్ రెడ్డి స్పందించి వారి కుటుంబం ఎలాంటి ఆధారం లేకుండా ఇబ్బందులలో ఉన్న విషయం తెలుసుకున్న సంఘం బాధ్యులు సంఘ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడంతో ఉపాధ్యాయులు స్పందించి తోచిన సహాయం అందించారు. అట్టి రూపాయలు రూ.1,50,000 జమ కాగా సంఘ బాధ్యులు అట్టి రూపాయలను మరణించిన కెజిబీవీ ఉపాధ్యాయురాలి విజయ కుమార్తె ల పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి భవిష్యత్ కొరకు వారి ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.75000లు చొప్పున రూ.1,50,000లు సుకన్య యోజన సమృద్ధి పోస్టాఫీస్ బాండ్లను వారి కుటుంబానికి బుధవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం,

మృతురాలి కుటుంబానికి అండగా పీఆర్‌టీయూ యూనియన్

పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి

కాకరవాయి గ్రామం నకు వెళ్లి రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రాథమిక సభ్యుడికైనా ఆపద వాటిల్లినది విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతీ సభ్యుడు నేనున్నాను అని తమ ముకుళిత హస్తాలను అందించడం అనేది సంఘం గర్వించదగిన విషయం అన్నారు.

సహకారం అందించి ఉపాధ్యాయ మిత్రులకు స్ఫూర్తినిచ్చి నేను సైతం అంటూ తమ దాతృత్వాన్ని చాటుకుని ఆపకాలం ఉపాధ్యాయ మిత్రులకు కల్పించడం ముదావహం. అంతే కాకుండా ప్రాథమిక సభ్యుడికి ఆపద వచ్చిన తక్షణం మేమున్నాం అని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించే రిలీఫ్ వెల్ఫేర్ స్కీం ప్రవేశ పెట్టే యోచనలో రాష్ట్ర శాఖ ఆదురులు చేస్తుంది అన్నారు. వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా స్పందించిన ఉపాధ్యాయ మిత్రులు అందించిన ఉదారతతో సేకరించిన విరాళాలను పిల్లలకు సహకరించినందుకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, సామల వల్లాభి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి, పలిత శ్రీహరి, వరంగల్ జిల్లా మాజీ %+%%% రమాదేవి, వర్ధన్నపేట నోడల్ ఆఫీసర్ సురేందర్, వర్ధన్నపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటిపాముల రమేష్, వెంగల అశోక్ కుమారస్వామి, నల్లబెల్లి మండల అధ్యక్షులు నకిరెడ్డి మహేందర్ రెడ్డి పెద్ద వంగర మండల అధ్యక్షులు గోట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, కేజీబీవీ ఎ స్పెషల్ ఆఫీసర్ మాధవి, హిమబిందు, కవిత, కేజీబీవీ ల పీజీసీఆర్టీ లు స్వాతి, కళ్యాణి, స్వప్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శాయంపేట : పెద్దకోడెపాక గ్రామం నుండి పరకాలకు పని నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఎదురుగా వస్తున్న బూడిద ట్యాంకర్ వాహనం ఢీకొనడంతో మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిలోని లలిత కన్వెన్షన్ హాల్ సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన మంద కర్రె సమ్మయ్య (65) పని నిమిత్తం బుధవారం తన టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై పరకాలకు వెళ్తుండగా, లలిత కన్వెన్షన్ హాల్ సమీపంలో ఎదురుగా వస్తున్న బూడిద ట్యాంకర్ ఢీకొనడంతో సమ్మయ్య తీవ్రంగా గాయపడ్డాడు. ఆటుగా వెళుతున్న వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని రోడ్డు ప్రమాదంలో గాయపడిన సమ్మయ్యను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా పరిస్థితి విషమించి మరణించాడు. సమ్మయ్య భార్య సమ్మక్క, కుమారుడు శివశంకర్ కలరు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపడుతున్నారు. సమ్మయ్య మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం



నవతెలంగాణ-హన్మకొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ 39వ ఇన్‌స్టలేషన్ కార్యక్రమం హంటర్ రోడ్ న్యూ శాయంపేట లోని లయన్స్ భవన్లో మంగళవారం ఉత్సాహంగా కొనసాగింది. క్లబ్ అధ్యక్షుడిగా సయ్యద్ నర్సారాజుద్దీన్, సెక్రటరీ గా రాయబండి విశ్వనాథ్ ఆనంద్, ట్రెజరర్‌గా తెరాల రమేష్‌బాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సయ్యద్ నర్సారాజుద్దీన్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు లయన్స్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, సభ్యుల సహకారంతో పేదలకు సేవ చేస్తా, క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా లయన్ పురుషోత్తం కుట్టు శిక్షణ కేంద్రానికి కుట్టుమిషన్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వెంకటేశ్వర్‌రావు, లయన్ వి.గోపాలరావు, లయన్ కన్నా పరశురాములు, లయన్ ముచ్చా రాజిరెడ్డి, లయన్ కన్నా పరశురాములు, లయన్ సయ్యద్ ఇక్బాల్ మొహియుద్దీన్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి

పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దుర్గం సారయ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీ ఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దుర్గం సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. గడిచిన 9 ఏళ్లలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ విద్యా వ్యవస్థని ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా నేటికీ విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాషబోయిన వేణుగోపాల్, అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-సంగెం

బొల్లికుంటలో బుధవారం యూత్ ఫర్ సేవ వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7,8వ తరగతి విద్యార్థులకు 30 వేల విలువగల పుస్తకాలు, జామెంట్రీ బాక్స్, పెన్నులతో కూడిన బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాగ్దేవి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రేమ్జీత్ పాల్గొని మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ఎంతో నైపుణ్యం దాగి ఉందని దాన్ని సద్వినియోగపరుచుకొని ఉపాధ్యాయుల మార్గదర్శనంలో బాగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని రాబోయే రోజుల్లో మీరు ఉన్నత స్థానానికి వచ్చి ఎంతో మంది విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా సభ్యులు మల్లికార్జున్, ఆనంద్ బాబు, సంతోష్, వేణు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

విద్యుత్ సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని వరంగల్ రీజియన్ డీఈ శంకర్ మల్లికార్జున్ పేర్కొన్నారు. వరంగల్ డివిజన్ ప్రాంతంలో విద్యుత్ లైనులకు దగ్గరగా చెట్ల కొమ్మలు ఉండడం వలన చెట్ల కొమ్మలను నరుకుతున్నారని, మామునూర్, కుమార్‌పల్లి, బైరిపాక్స్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ప్రజలు సహకరించాలని డీఈ కోరారు.

నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బుధవారం రోజున ఏబీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఏ బీ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది అనంతరం ఏ బీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఉద్యోగాలను భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతని మోసం చేయడం జరిగిందని మంద నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదేవిధంగా కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలలో ఎస్సీ ఎస్టీ రీసెర్చ్ స్కాలర్ విద్యార్థులకు ఫెలోషిప్ లను రద్దు చేయడం జరిగిందని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలని ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ రంగానికి కొమ్ముకాస్తుందని అన్నారు బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీ ఎస్ ఎఫ్ నాయకులు మధు గౌడ్, ప్రదీప్ సాయి కార్తీక్, కిరణ్, వెంకటేష్, సురేష్, రాజ్ రంజిత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాసులు ఉచితంగా ఇవ్వాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

గ్రామీణ విద్యార్థులకు ఉచిత బస్‌పాసులు అందించి విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగకుండా ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎస్ఎఫ్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ గ్రామాల నుండి వర్ధన్నపేట జూనియర్ డిగ్రీ కళాశాలలకు విద్యార్థులు చేరుకోవాలని బస్సు సౌకర్యం లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తూరు గ్యారం బురహాన్ పల్లి కొండూరు తిరుమలాయపల్లి బండౌతాపురం, కొత్తపల్లి బండరపల్లి ల్యాబర్తి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులంతా ఆటోలకు వేలి చూడడం వలన సరైన సమయంలో విద్యార్థులు సమయానికి కళాశాలకు హాజరు కాలేకపోతున్నారు అదేవిధంగా విద్యార్థులకు ఫ్రీ బస్సు సౌకర్యం లేకపోవడం వలన కళాశాలకు హాజరు కాక తీవ్రంగా నష్టపోతున్నారు అదేవిధంగా విద్యార్థులకు బస్సు పాసులు కూడా ఉచితంగా ఇవ్వాలని వారు కోరారు.

ఇక్కడ ఉన్నటువంటి స్థానిక ఎమ్మెల్యే మరియు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రత్యేక చొరవ చూపాలని ప్రజా ప్రతినిధులు తక్షణమే విద్యార్థులకు న్యాయం చేకూర్చాలి ఆయా గ్రామాల నుండి ఉదయం 8 గంటలకు మరియు సాయంత్రం నాలుగు గంటలకు విద్యార్థులకు సమయానుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు వర్ధన్నపేట మండల అధ్యక్షుడు కళ్యాణ్, సాయి, దిలీప్, రాజు, రంజిత్, బన్నీ, అక్షయ, దివ్య, మానస, అశ్విని తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ కంపెనీగా మారిన టీఆర్ఎస్ ప్రభుత్వం

టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ గన్నోజు శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంగెం

మామునూరు చెప్పి టెక్స్‌టైల్ పార్కు కోసం రైతుల వద్ద నుంచి 1300 వందల ఎకరాలు సేకరించి రైతులకు రూ.10లక్షలు ఇచ్చి ఇప్పుడు బడా కంపెనీలకు 70 లక్షలకు ఎకరం చొప్పున అమ్మకా ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీగా మారిందని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. బుధవారం గీసుకొండ, కొనాయమాకుల గ్రామంలో 'గడప గడపకు గన్నోజు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని, మాట తప్పిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఇంటికి పంపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ్ల సంపత్ రెడ్డి, కేదారి స్వామి, సాంబరెడ్డి, నీలం పరశురాములు, పరకాల మండల పార్టీ అధ్యక్షులు ఎల్కుం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంగులోయినవేందర్, వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రేగిరి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు గంగాధర్, వీరాంజనేయులు, నడిగూడ మండల పార్టీ అధ్యక్షులు ఓద్యాంబరంచారి, ప్రధాన కార్యదర్శి బండారు శివ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి

జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జాటోత్ మంగీలాల్, గంధసిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.. ఈకార్యక్రమానికి సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు

రూ. 30 వేలు ఇవ్వాలని , ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ఆదివారం, పండుగ రోజులలో సెలవులు ఇవ్వాలని ,గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని, లేనియెడల దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని సంబంధిత ఎంపీడీవో రవీందర్‌రావుకు అందజేశారు. ఈకార్యక్రమంలో కె.భాస్కర్, బి కనక లక్ష్మి డి.సాయిలు , ఎండి అక్బర్ , వి .అనిల్, కే .ప్రమోద్ , టి.సంజీవ, సత్యం కట్టయ్య,ఎం .ప్రశాంత్, యాకయ్య, ఎస్ శ్రావణ్, డి వెంకన్న ,ఏ సుశీల, టి సుగుణ, ఎస్ సారయ్య, టి వెంకన్న, బాలియా, మాణిక్యం, ఏ సురేష్, టీ తిరుపతి ,వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నెల్లికుదురు

హెచ్ఐ పై అవగాహన కార్యక్రమాన్ని కల్పించినట్లు సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ స్థానిక వైద్యాధికారి డాక్టర్ అన్వేష్ తెలిపారు మండల కేంద్రంలోని స్థానిక. పిహెచ్ సి లో డాక్టర్ అన్వేష్ కుమార్ అధ్యక్షతన ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు హెచ్ఐవి పై బుధవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం అందించే సేవలు గురించి క్లుప్తంగా వివరించారు ప్రస్తుత సమాజంలో హెచ్ఐవి బారిన పడకుండా ఉండడం కోసం సంపూర్ణ సురక్ష కేంద్రం కృషి చేస్తుందని చెప్పారు ఎవరైనా హెచ్ఐవి బాధితులు ఉన్నట్లయితే వారి పైన వివక్షత చూపకూడదని అన్నారు వారిపై వివక్షత చూపించినట్లయితే 2017 పార్లమెంట్ చట్టం ప్రకారం వారిపై కఠినమైన చర్యలు రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధించబడునని చెప్పారు వారి పట్ల అంకిత భావంతో ఉండాలని అన్నారు వారికి హెల్త్ ఇష్యుస్ ఏమన్నా వచ్చినట్లయితే మనము దగ్గరుండి సర్వీసెస్ ఇప్పించాలని చెప్పారు అదే విధంగా సంపూర్ణ సురక్ష కేంద్రంలో హెచ్ఐవి బారిన పడకుండా ఉండడం కోసం ప్రతి ఒక్క ఆరోగ్య పరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మండలంలోని ప్రజలందరూ ఉచితంగా రక్త పరీక్షలు చే యించుకోవాలి మీ హెచ్ ఐ వి స్టేటస్ ను తెలుసువాలని చెప్పారు హెచ్ఐవి ఉన్న ట్లయితే మందులు వాడాలని హెచ్ఐవి లేనట్లయితే సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క సేవలు వినియోగించుకోవాలని మరింత సమాచారం కోసం జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1097కు ఫోన్ చేసి సమాచారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ కుసుమ రమేష్, ,శాంతమ్మ సి హెచ్ ఓ మేరెఫ, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు మనసమ్మ, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎపీఎంగా కిరణ్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-గార్ల

మండల నూతన ఎపియంగా కిరణ్ స్థానిక స్వయం కృషి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం బాధ్యత లు స్వీకరించారు. కిరణ్ ఇంతకు ముందు కురవి మండలం లో ఎపియంగా బాధ్యతలు నిర్వహించి బదిలిపై మండలానికి వచ్చారు.ఈ సందర్భంగా సిసి లు,సిబ్బంది నూతన ఎపియం కిరణ్ కు పుష్పగుచ్ఛము అందించారు. కాగ ఇప్పటి వరకు మండలంలో ఎపియంగా బాధ్యతలు స్వీకరించిన డి.సత్యనారాయణ బదిలీ నిమిత్తం కురవి మండలానికి వెళ్లారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎపియం డి.సత్యనారాయణ, సిసి లు లక్ పతి,ధనలక్ష్మి,భాగ్యలక్ష్మీకోటేశ్వరి,సిబ్బంది ఉన్నారు.

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు కేంద్రంలోని నలంద పాఠశాల యజమాన్యం పై క్రిమినల్ కేసులను నమోదు చేసి,పాఠశాలను సీజ్ చెయ్యాలని ఎస్సీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్,టి యస్ యూప్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్ డిమాండ్ చేసారు. బుధవారం జరిగిన విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ తొర్రూరు నలంద పాఠశాలకు1 నుండి ఐదు తరగతుల వరకు ఎలాంటి అనుమతులు లేకున్నా విద్యార్థిలకు అడ్మిషన్లు ఇస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. అధికారులు పర్మిషన్ లేదని పత్రిక ప్రకటన చేసిన ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు చేసుకుంటున్న నలంద యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి,పాఠశాలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. లేని. చో సంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్, రసమేష్, కృష్ణ పాల్గొన్నారు.

మోడీ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 8వ తేదిన వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 10:30 గం టలకు జరగనున్న బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వద్ది రాజు రామచంద్రరావు అన్నారు. మండల కేంద్రం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన యువతకు ఉపాధి లేక నక్సలైట్ల అవతారం ఎత్తి తిరుగుబాటు చేసిన చరిత్ర ఉమ్మడి వరంగల్ లో ఉందని అన్నారు. దేశానికి తీవ్ర వాదం గొడ్డలి పెట్టు అని యువత చెడు మార్గాలు పట్టకుండా ఉపాధి కల్పనలో భాగంగా ఖాజీపేటలో రైల్వే వ్యాగన్ల ప్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారని చెప్పారు. నిజానికి ఖాజీపేట లో గత 5 సంవత్సరాల క్రితం వందే భారత్ రైల్వే ప్యాక్టరీ ఏర్పాటు చేయడానికి కేంద్రం ప్రభుత్వం చొరవ చూపిందని కాని రాష్ట్ర ప్రభుత్వం స్థలం చూపించకపోవడం వలన ప్యాక్టరీ వేరే రాష్ట్రంలో నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.మానుకోట జిల్లాలో గిరిజన యూనివర్శిటి ఏర్పాటుకు స్థలం చూపించకుండా యూనివర్శిటి నిర్మాణం ఎలా చేపడతారని సియం కేసీఆర్ ను ప్రశ్నించారు.రైల్వే వ్యాగన్ల ప్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా నిర్వహించే ఈ బహిరంగ సభకు బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథక లబ్దిదారులు,ప్రజలు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావూక విమల్ కుమార్ జైన్, మండల అధ్యక్షుడు జస్వంత్ ఠాగూర్,నాయకులు హిమంది బెనర్జీ, గుగు లోత్ దేవా, బుజ్జిబాబు ఉన్నారు.

నిర్దిష్టమైన కార్యాచరణతో అభివృద్ధి కార్యక్రమాల పనులను చేపట్టాలి

అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్



నవతెలంగాణ-మహబూబాబాద్

వర్షాభావ పరిస్థితులపై, పారిశుద్ధ్యంపై పట్టణ ప్రాంతాల్లో సురక్షిత పనులను ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్దిష్టమైన కార్యా చరణతో అభివృద్ధి పనులను చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని చాంబర్లో మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మునిసిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ లలో పారిశుద్ధ్యంపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి కావున మునిసిపాలిటీలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు నోటీసులు ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు మారే విధంగా చూడాలని, వాటర్ ట్యాం కుల ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ వంటి పనులను ముందు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి శుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని, మెయిన్ రోడ్ల నుండి వార్డు రోడ్లలో నీరు చేరకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలని, పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్, క్యాపులను పంపిణీ చేయాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్రాంతాలలో డ్రెయిన్స్ ద్వారా లోతట్టు ప్రాంతాలకు మళ్లించాలని, హాస్టళ్లలో చెత్తసేకరణకు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని, స్వచ్ఛ్ భారత్ మిషన్ లో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే చోట తెలిపే విధంగా ఒక బుక్లెట్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.మునిసిపాలిటీలలో హరిత హారంలో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి గుంతలను తీసి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, అందుబాటులో ఉన్న నర్సరీలలో మొక్కలను తయారు చేసి పెట్టుకోవాలన్నారు. పట్టణ ప్రకృతి వనా లలో నర్సరీలు తయారు చేసేందుకు మొక్కలు సిద్ధం చేయాలన్నారు. పట్ట ణాలలో షాపింగ్ కాంప్లెక్స్, అపార్టుమెంట్లలో, సూపర్ మార్కెట్ లలో, సినిమా హాళ్లలో భద్రతా చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు నిర్వహించాలని, అక్రమంగా నిర్మించిన కట్టడాలను తనిఖీ చేసి నివేదికలను అందజేయాలన్నారు. ఈసమా వేశంలో మునిసిపల్ కమిషనర్లు కె.ప్రసన్నారాణి, కుమార్,రాజు, డిఈ ఉపేందర్, ఏఈలు టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్, సివిల్ ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

సివిల్ సప్లైస్ కార్పోరేషన్ లో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులుగా పనిచ స్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మహబూబాబాద్ లో జిల్లా కలెక్టరేట్లో సివిల్ సప్లై కార్పొరేషన్ డిస్టిక్ మేనేజర్ కృష్ణవేణికి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫలాలు సంస్థ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన అనంతరం అసోసియేషన్ తరపున కే బాలకృష్ణ ఎం ప్రదీప్ జి అనిల్‌కుమార్ మాట్లాడారు సివిల్ సప్లై కార్పొరేషన్ నిర్వహిస్తున్న ధాన్యం సేకరణ ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ కార్డు సరఫరా గ్యాస్ సరఫరా రైతులకు డబ్బులు చెల్లింపులలో నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు గత పదిహేనుగా చాలీచా లని వేతనాలతో అష్ట కష్టాలు పడుతున్నామని అన్నారు కరోనా సమయంలో కూడా ప్రమాదపు అంచుల్లో పనిచేశామని మాలో కొందరు విధి నిర్వహణలో చని పోవడం జరిగిందని అన్నారు చాలామంది అనారోగ్యంతో ఆసుపత్రిపాలై అప్పుల పాలయ్యారని ఎలాంటి సాయం లభించలేదు అన్నారు మాలో చాలామందికి ఇతర పోటీ పరీక్షల్లో పాల్గొనే అర్హత వయసు దాటిపోయిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు తమను గ్రేడ్ 3 ఉద్యోగుల భావిస్తూ ప్రాథమిక స్థాయి వేతనాలు ఇవ్వాలని అన్నారు.

అటెండలకు క్లాస్ ఫోర్ స్థాయిలో వేతనాలు కార్పొరేషన్ ద్వారానే ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని కోరారు ఆరోగ్య బీమా జీవిత బీమా కల్పించాలన్నారు ఇప్పుడు ఇస్తున్న సిఏ పెంచాలని ఇతర జిల్లాలలో పనిచేస్తున్న వారికి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు మహిళా ఉద్యోగులకు వేతనములతో కూలిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ యూనియన్ నాయకులు వి వెంకటేష్ రంజిత్ కుమార్ ప్రసాద్ శశిధర్ ఖాజా మైనుద్దీన్ బి నరేష్ సారంగం యాకన్న నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రోడ్లకు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో వేస్తున్న ప్రభుత్వ రోడ్లకు సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సేవాలాల్ సేన మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కాంట్రాక్టర్ వారు చేసే పనుల పై సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కమిషన్ రూపంలో డబ్బులు ము ట్టజెప్పి తమ ఇష్టానుసారంగా రోడ్డు పనులు చేస్తున్నారని ఆరోపించారు. అలా వేసిన రోడ్లు సంవత్సరానికో రెండు సంవత్సరాలకో రోడ్లు వర్షానికి కొట్టుకు పోతాయని, మళ్లీ ప్రజాధనం వృధా అవుతుందని అన్నారు. దీని పై ప్రజలు కూ డా స్పందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక రోడ్డు వేస్తే గ్యారంటీగా మినిమం 10 సంవత్సరాలు దాని మెయింటెనెన్స్, వేసిన కాంట్రాక్టర్ దే బాధ్యత అని చట్టం చేసినా, అది అమలు చేయడం లేదని, ఎందుకంటే ఆ కాంట్రాక్టర్లు అధికార పార్టీ నాయకులకు, అధికార పార్టీకి ఫండ్స్ డొనేషన్స్ చేస్తున్నారని పేర్కొన్నారు.

మండలంలోని జగ్నాతండా నుండి బాల్యతండ పోయే రోడ్డు ఈ రోడ్డు వేసి



మూడు సంవత్సరాలు కూడా కాలేదని, ఇంతలోనే కంకర రాళ్లు బయటకు తేలుతున్నాయని, మధ్య మధ్యలో రోడ్డు డ్యామేజ్ అయ్యిందని దీనికి సదరు కాంట్రాక్టర్ కారణమని ఆరోపించారు. దీని పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్, వెంకన్న, బిచ్చ, మోహన్, బాబురావు, మంగీలాల్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జిపీ సిబ్బంది నిరవధిక సమ్మె



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బంది , అండ్ కారోబార్ల , బిల్ కలెక్టర్ మల్టీ పర్పస్ వర్కర్లు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 6 నుండి నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె సైరన్ మోగనించినట్లు మరిపెడ మండల గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు ప్రకటించారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు కె దన్ సింగ్ కు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం మండల కార్యదర్శి అలవాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని వారు గత అనేక ఏళ్ల నుండి చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం వచ్చిన తర్వాత 51వ జీవో తీసుకువచ్చిందన్నారు. ఆ జీవో ద్వారా మల్టీ పర్పస్ వర్కర్స్ సిబ్బందితో కలిసి కారోబార్లు కూడా పనిచేయాలని పెట్టిన నిబంధ నలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి గతంలో కోరినట్లు వారు తెలిపా రు. 10దేళ్లయిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలే దన్నారు. సీనియర్ గ్రామ పంచాయతీ సిబ్బంది కారోబార్లనుగుర్తించి వారికి అసిస్టెంట్ కార్యదర్శిగా పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేగాక సిబ్బందికి 15,500 రూపాయల వేతనం, కారోబర్లకు 19,500 వేతనం కింద చెల్లించాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి గ్రామపంచాయతీ సిబ్బంది చేసిన కృషి అంత ఇంత కాదన్నారు. పల్లెల్లో సుందరంగా తీర్చిదిద్దిన మాకు కడుపులుకాలి ఆకలితో అలమటిస్తున్నామని ఆవేదన చెందారు. పీఎఫ్ ఈఎస్ఐ,ఇవే కాక ఇతర సమస్యలతో పాటు మా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.. సమస్యల సాధన కోసం మే 5 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళుతున్న సందర్భంలో ప్రజలు మమ్ములను అర్థం చేసుకొని మాకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్ల, యూనియన్ మండల కార్యదర్శి అలవాల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు గుగులోతు నరేష్, కోశాధికారి గంగుల మహేష్, నాయకులు ఎ వేణుగోపాల చారి, ఆర్ వెంకన్న, జి నగేష్, ఎం యాకయ్య, ఏ నర్సయ్య తదితరులు ఉన్నారు.

బీజేపీ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాక సందర్భంగా ఈనెల 8న వరంగల్ లో నిర్వహించే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర పాలసీ కన్వీనర్ భూక్య రాజు నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వాసం మునీందర్ మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భూపతి తిరుపతి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్య దర్శి ఈసం నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి మురళి, తోటకూరి మధు,శివరాం,జజ్జరి విజయ్, యాకన్న, కొమ్మాలు, రూప్లా నాయక్, హరిలాల్, బిక్షపతి, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట నర్సరీ పరిశీలన

గార్ల : సీతంపేట గ్రామపంచాయతీ లోని నర్సరీని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించి నిర్వహ ణను పరిశీలించారు.అవసరం మేరకు మొక్కలు నాటేందుకు పూలు, పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లానిటేషన్ కు మొక్కలను సిద్ధం చేయాలని, నర్సరీ లో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకుని రిజిస్టర్ తనిఖీ చేసి నర్సరీ నిర్వాహణ తీరును అభినందించారు. ఈ సందర్భనలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపిడిఓ రవీందర్ రావు, ఎంఇవో బి.పూల్ చంద్,ఎంపిఓ. రజినీ, ఎపిఓ సజన్ స్వరూప్, ఇంచార్జి తహసీల్దార్ వీరన్న, ప్రిన్సిపాల్ సేనా, అకడమిక్ ఇంచార్జి రమేష్,ఉపాధ్యాయులు, జనార్దన్ పాల్గొన్నారు.

ఎస్సీ వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఎస్సీ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కీలోతు సాయికుమార్ డిమాండ్ చేశారు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హాస్టల్ సందర్శించి ధర్నా చేశారు. హాస్టల్ లో ఎక్కడికి అక్కడ పిచ్చి మొక్కలు పెరిగాయని నైట్ వాచ్మెన్ లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు హాస్టల్లోకి విష సర్పాలు పేర్లు కీటకాలు వస్తాయని ఆవేదన చెందుతున్నారు ఆట స్థలం చదును చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు శ్రీకాంత్, నితిన్ హాస్టల్ కమిటీ సభ్యులు అరవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : వీఆర్ఏ జేఏసీ

నవతెలంగాణ-తొర్రూరు

దశాబ్ది ఉత్సవాల అనంతరం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకొని వీఆర్ఏ కుటుంబాలలో వెలుగు లు నింపాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా జనరల్ సెక్రెటరీ దూగుంట్ల శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధ వారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ జేఏసీ తొర్రూ రు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో దూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అడగందే అ మ్మయినా అన్నం పెట్టదని అంటారు కానీ మేము అడగ కుండానే మాకు పే స్కేలు, వీఆర్ఏ వారసులకు ఉద్యో గాలు అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మా పాలిట దేవుడని అన్నారు. దశాబ్ది ఉత్సవాల అనంతరం మీ హామీలు అమలు చేస్తానని మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మా హామీలను అమలు చేసి వీఆర్ఏ కుటుంబాలలో పండగ వాతావరణాన్ని కలగజే యాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో వీఆర్ఏ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కంభంపాటి సతీష్, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గార రత్తయ్య, వీఆర్ఏ జేఏసీ మహిళా తొర్రూరు డివిజన్ అధ్యక్షురాలు శిరీష, వీఆర్ఏలు మహ బూబ్ పాషా, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని పుస్తక విక్రయ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కుతూ అనుమతులు లేకుండా పుస్తాకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూళ్ల చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షు డు యం.లోకేష్, టిఆర్ఎస్ ఎస్వీ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ పాషలు కో రారు. మండల కేంద్రంలోని బిఎస్ ఎస్ పాఠశాల ను సందర్శించడానికి వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ కు బుధవారం వినతిపత్రం అందిం చారు. ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం పుస్తకా లు విక్రయిస్తున్నారని ఈ విషయం జిల్లా,మండల విద్యశాఖ అధికారుల దృష్టి కి తీసుకెళ్ళిన ప్పటికి పట్టించు కోవడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయల కొరత వలన విద్యార్థులు ప్రైవేటు పాఠశా లలకు వస్తున్నారని దినిని ఆసరాగా తీసుకుని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం పుస్తకాలకు రూ.4వేల నుండి రూ.5 వేలవసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టి గుర్తింపుని రద్దు చేయాలని డి మాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో శరత్, విష్ణువంశీ, సాయి పాల్గొన్నారు.

పోడు రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-కొత్తగూడ

పోడు పట్టాల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం పోడు రైతులను దగా చేస్తున్నదని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ఆరోపించారు.బుధవారం మండలకేంద్రంలోని న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారకభవనం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మాట్లాడుతూ పోడు పట్టాల పంపిణీలో రాజకీయ జోక్యం మితిమీరిందని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 నాటికి పోడు వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ పట్టా హక్కులు కల్పించాల్సి ఉండగా కొద్దిమందికి మాత్రమే తూతూ మంత్రంగా పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పోడు రైతుల పట్టాల విషయంలో పారదర్శకత పాటించి రాజకీయ జోక్యం లేకుండా పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు బుర్క వెంకటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి యుగేందర్, జిల్లా నాయకులు పుల్లన్న బుర్క బుచ్చి రాములు, జీవన్, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, పూర్ణచందర్, గట్టి సురేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-బయ్యారం

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్న వ్యాపారుల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. బుధవారం సిపిఐ(ఎం) మండల కమిటి సమావేశం తుడుసు యాదగిరి అధ్యక్షతన స్థానిక వేజెళ్ల సైదులు రావు భవనంలో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ...ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే విత్తన, విక్రయ, రసాయన ఎరువుల దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని అన్నారు. రైతుల అవసరాలను ఆసార చేసుకుంటున్న వ్యాపారస్తులు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఇది ఒక తంతులా జరుగుతున్నదని తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖా అధికారులు విత్తనాల పై ఈ ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా సూచనలు సలహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం రసాయన ఎరువులను సకాలంలో రైతులకు అందుబాటులోకి తేవక పోవడం వల్ల వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు. ఎరువుల దుకాణదారులు ఎరువుల కొరత ఏర్పడినప్పుడు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో కఠిన చర్యలు చేపట్టవలసిన అధికారులు కంటి తుడుపు చర్యలు చేపడుతున్నారు అన్నారు. అధికారుల తీరు చూస్తుంటే వ్యాపారస్తులతో కుమ్మక్కయ్యారనే అనుమానాలు కలుగుతున్నాయనీ అన్నారు. నకిలీ విత్తనాలను అమ్మేవారి పైనా ఎక్కువ ధరలకు ఎరువులు అమ్మే వ్యాపారుల పై వ్యవసాయ శాఖా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు ముందుగానే చేరువు కాల్వల మరమత్తులు చేసి రైతులను ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖా అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. లేనియెడల రైతులకు అండగా తమ పార్టీ నాయకత్వంలో ఆంధోలనలు చేపడతానని హెచ్చరించారు. ఈ సమావేశంలో మేరుగు వెంకన్న, ఆనందరావు, జుజ్జురు శ్రీను, వళ్లా వెంకన్న, వెంకటయ్య, సిలార్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కలు చూపిస్తున్న చికెన్, కోడిగుడ్ల ధరలు



నవతెలంగాణ-నరసింహుల పేట

చికెన్ ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. శుభకార్యాల వేళ ధర పెరగడంతో ప్రజలు తప్పనిసరిగా చికెన్ కొనుగోలు చేస్తున్నారు. ధరలతోపాటు పెరిగినా చికెన్ కొనుగోళ్ల ఏమాత్రం తగ్గటం లేదు. సరిగ్గా నెల రోజుల క్రితం చికెన్ కిలో ధర రూ.200 పలికింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.280.చొప్పున విక్రయిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో కిలోకు రూ.80 పెరిగిపోయింది. మండల కేంద్రంలో .స్కిన్ రూ.290 స్కిన్‌లెస్ రూ.300 చొప్పున విక్రయిస్తుండగా.. సాధారణ మార్కెట్లలో మాత్రం రూ.300లకు తగ్గకుండా విక్రయాలు చేస్తున్నారు. సీజన్‌లో సాధారణంగా చికెన్ ధర పెరగటం సహజం. ఈ ఏడాది సాధారణ స్థాయి కంటే అధికంగా పెరుగుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల వందల కొద్దీ కోళ్లు చనిపోతుండటంతో పౌల్ట్రీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆ నష్టాన్ని తట్టుకునేందుకు ధరలను పెంచాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. దానికి తోడు వైశాఖ, జ్యేష్ఠ మాసాల్లో వివాహ ముహూర్తాలు ఉండటం వల్ల డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవటం ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు వివరిస్తున్నారు.

గుడ్డు ధరలూ పెరిగాయ్

కోడిగుడ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. కోడిగుడ్లు అమ్మే దుకాణాల వద్ద భారీగా క్యూలైన్లు కనిపిస్తున్నాయి. గత నెలలో పాతిక గుడ్లు సుమారు రూ.125 నుంచి రూ.180 వరకూ విక్రయించారు. ఇప్పుడు 25 కోడిగుడ్లు రూ.180కు హెూల్‌సేల్ వ్యాపారులు విక్రయిస్తుండగా.. రిటైల్‌గా ఒక్కొక్కటి రూ.6, రూ.6.50 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ రేట్లు చూసి మండల ప్రజలు పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో ఉన్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు రోజంతా కూలికి పోతే 200 రూపాయలు వస్తే ఆ డబ్బులు మార్కెట్ పట్టుకో పోతే కనీసం చికెన్. కోడిగుడ్లు కూడా రావడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెరిగిన చికెన్ కోడిగుడ్ల ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని మండల ప్రజలు కోరుతున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

ఎస్ఐ రమేష్

నవతెలంగాణ-చిట్యాల

మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఎస్సై జె రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని కైలాపూర్ శివారులో వాహనాలు తనిఖీ చేశారు. ఒక వ్యక్తి మద్యం తాగి వాహనం నడుపుతుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం పత్రాలు లేని 10 వాహనాలకు చలానాలు వేసినట్టు తెలిపారు. కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలకు దరఖాస్తులు చేసుకోవాలి : ఎంఈఓ

నవతెలంగాణ-గణపురం

గణపురం ములుగు మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ ఎయిడెడ్ మైనారిటీ పాఠశాలల బాల బాలికలు 2023-2024కు గాను 4వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి చిలువేరు సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతి ప్రవేశాలకు స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ జరుగుతున్నందున నాలుగవ తరగతికి అర్హతలు 1-09-2014 నుండి 31-08-2015 మధ్యగల వయస్సు విద్యార్థులు అర్హులు అన్నారు. ఐదవ తరగతికి అర్హతలు,01-09-2013 నుండి 31-08-2014 మధ్య వయసు గల బాల బాలికలు అర్హులు అన్నారు. ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డ్, మూడవ తరగతి, నాలుగవ తరగతి ఉత్తీర్ణులు స్టడీ సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు. 10 గంటల వరకు ఎంఈఓ ఆఫీస్ మండల విద్యా వనరుల కేంద్రంకు హాజరు కావాలన్నారు. మండలంలో సెలెక్ట్ అయిన వారు జిల్లాలో, రాష్ట్ర స్థాయిలో ఎంపిక జరుగుతుందన్నారు

చెట్లను ఢీకొడుతున్న వాహనాలు... పోతున్న ప్రాణాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా నుండి తాడ్వాయి మధ్యలో జాతీయ రహదారి వెంట ఉన్న చెట్లను వాహనాలు ఢీకొడుతుండడంతో ప్రయాణికుల ప్రాణాలు పోతున్నాయి. తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గత నెల, ఈ నెలలో ముగ్గురి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ప్రధానంగా తారు రోడ్డును ఆనుకొని చెట్లు ఉండడం వల్ల వాహనం అదుపుతప్పినపుడు చెట్లను ఢీకొట్టాల్సిందే ఇలాంటి పరిస్థితుల్లో వాహన స్పీడును బట్టి ప్రయాణిస్తున్న ప్రయాణికుల ప్రాణాలు పోతున్నాయి. గత నెలలో తల్లి కొడుకులు ద్విచక్ర వాహనంపై బుట్టాయిగూడెం నుండి ములుగు వస్తున్న క్రమంలో తాడువాయి పసర మధ్య బీటి రోడ్డును ఆనుకొని ఉన్న చెట్టును ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో తల్లి కొడుకులు సంఘటనా స్థలంలోని చనిపోయారు. రెండు రోజుల క్రితం హైదరాబాదు నుండి మేడారం సందర్శనకు వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో అదుపుతప్పి చెట్టును



ఢీకొనడం జరిగింది. ఈ దుర్ఘటనలో 50 సంవత్సరాల పెద్దమనిషి చనిపోవడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బీటీ రహదారి వెంట కొంతమేర మార్జిన్ ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని వాహన దారులు ప్రయాణికులు తెలుపుతున్నారు. ప్రమాదాల నివారణకై ఇలాంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు సూచనలు చేస్తున్నారు. వీటి రహదారిని ఆనుకొని సుమారు 4 లేక 5 ఫీట్ల వెడల్పున మొరం పోసి ఖాళీగా ఉన్నట్లయితే ప్రమాదాలు జరగవని అంటున్నారు. నిరంతరం ఇసుకను తరలించే భారీ వాహనాలు సైతం పలుమార్లు చెట్లను ఢీకొన్న సంఘటనలు ఉన్నాయి. డ్రైవర్లు చనిపోయిన పరిస్థితులు ఉన్నాయి. అటవీ అనుమతులు తీసుకొని రహదారిని ప్రమాదాల నివారణకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.

చెట్లు తొలగించడం పెద్ద ప్రాసెస్

డిఈ కుమారస్వామి ఎన్ హెచ్ 163వ రహదారి

వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ లో ఉన్న చెట్లను తొలగించడం అనేది ఒక పెద్ద ప్రాసెస్. అంత ఈజీగా అనుమతులు లభించవు. ఈ పరిధిలో నిర్ణయిత వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలను నివారించుకోవాలి అంతకంటే మార్గం లేదు. వాహనాలు నడిపే వారు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.



పంచాయితీ కార్మికుల సమ్మె బాట

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. జూలై 6 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్మిక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వతీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎంపీవో కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ జీపీ కార్మికులను పర్మినెంట్ చేసి, పీఆర్‌సీవో పేర్కొన్న బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి 19వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాల్లో కేటగిరీ వారిగా పంచాయతీ సిబ్బందికి నెలకు రూ.15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, కారోబార్, బిల్ కలెక్టర్ ఇతర స్కేల్ సిబ్బందికి రూ.19,500 చెల్లించాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని, అర్హులందరికీ ప్రమోషన్, ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని, బకాయి వేతనం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం లాజర్, మండల అధ్యక్షుడు బోసు రాజు, కారోబార్లు శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వినయ్, శ్యాం ప్రకాష్, ప్రవీణ్, కుంభం రాజు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం(సిఐటియు) జేఏసీ కమిటీ అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కారోబర్లు ఎలక్ట్రిషన్లు పంచాయతీ సిబ్బంది అందరూ కలిసి బుధవారం మండల అభివృద్ధి అధికారిరవీందర్ నాథ్‌కు నేటి నుండి జేఏసీ కమిటీ ద్వారా సమ్మెకు వెళ్తున్నామని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కనీస వేతనం సపాయిలకు 15,500 ఎలక్ట్రిషన్లకు పంప్ ఆపరేటర్లకు కారోబర్లకు 19000 ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ ప్రత్యేక గ్రాంట్ ద్వారా చెల్లించాలని కోరారు.

కృతజ్ఞతలు : లేళ్ల ముక్తేశ్వర్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు, మండల యూత్ ప్రెసిడెంట్ కటకం అశోక్‌కు మండల యూత్ ప్రధాన కార్యదర్శి లేళ్లముక్తేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, జడ్పీటిసి గుడాల అరుణ - శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.



కృష్ణ కుటుంబానికి అండగా బీజేపీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల మరణం పొందిన ఎలమర్తి కృష్ణ (బాబు) కుటుంబానికి బీజేపీ పార్టీ ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని బిజెపి పార్టీ పాలసీ అండ్ రీసెర్చ్ తెలంగాణ ఇన్చార్జి ముఖ్య రాజు నాయక్ అన్నారు. బుధవారం కృష్ణ కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రజు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు కడప బిక్షపతి తో కలిసి రాజు నాయక్ పరామర్శించి ఓదార్చారు. కృష్ణ కుటుంబాన్ని క్లిష్ట పరిస్థితుల్లో కూడా బిజెపి పార్టీ ఆదుకుంటుందని అన్నారు. అనంతరం కృష్ణ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ బలరాం ఓటీసీ ఇన్చార్జి అల్లే శోభన్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చందా జ్యోతి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంతి రెడ్డి రమాదేవి శక్తి కేంద్రం ఇంచార్జ్ లు అంతిరెడ్డి సత్తిరెడ్డి వలపుదాసు రవిశంకర్ సమల శ్రీను మండల సోషల్ మీడియా కన్వీనర్ బొల్లంపల్లి మురళి కో. కన్వీనర్ పబ్రేం రవీందర్ రెడ్డి సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి

నవతెలంగాణ - ములుగు

త్వరలో ములుగు జిల్లా మెడికల్ హబ్‌గా మారనుందని ములుగు జెడ్పీ ఛైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ములుగు జిల్లా ప్రజల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఉన్న ప్రేమకు ఇది నిదర్శనం అన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ రావడానికి సహకరించిన వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు కి,మంత్రి కేటీఆర్ కి, జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు కి,సత్యవతి రాథోడ్ కి,జిల్లా ప్రజాప్రతినిదులకు,అందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



పోడు రైతులందరికీ పట్టాలివ్వాలి : గుమ్మడి సోమయ్య

నవతెలంగాణ-మంగపేట

జిల్లాలోని పోడు రైతులందరికీ పట్టాలిచ్చి రైతుబంధు రైతు బీమా వర్తింపచేయాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య డిమాండ్ చేశారు. బుదవారం మండలంలోని రాజుపేట గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పొట్రు సమ్మయ్య అధ్యక్షతన తుమ్మల ముఖర్జీ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క పలుమార్లు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఫలితంగానే పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసనట్లు తెలిపారు. పోడు భూముల్లో గిరిజనులకు పట్టాలిచ్చినట్లే గిరిజనేతరులకు సైతం పట్టాలిచ్చి ఆదుకోవాలని గుమ్మడి సోమయ్య డిమాండ్ చేశారు. పట్టా రైతులతో పాటు కౌలు రైతులను కూడా పరిగణలోకి తీసుకోని రైతుబంధుచ రైతుబీమా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడు, టీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాద మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌళం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి, సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, అనుముల రాఘవరెడ్డి, తుమ్మూరి రాంరెడ్డి, గంగెర్ల రాజారత్నం, బొనుగు హన్మంతరావు, వీర్ల రాఘవరెడ్డి, తీగల మల్లారెడ్డి, ఆకుతోట వెంకన్న, బుచ్చిరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల ఎంపిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపిక నేడు మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో జరుగుతోందని మండల విద్యాశాఖ అధికారి వేల్పుల ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4 వ తరగతిలో ప్రవేశం కొరకు మూడవ తరగతి 2022-23లో పాస్ అయి వుండి, 01-09-2014 నుండి 31-08-2015 మధ్య పుట్టినవారు మాత్రమే అర్హులని, 5వ తరగతిలో ప్రవేశం కొరకు నాలుగవ తరగతి 2022-23లో పాస్ అయివుండి, 01-09-2013 నుండి 31-08-2014 మధ్య పుట్టినవారు వారు మాత్రమే అర్హులని తెలిపారు. ప్రవేశం పొందుటకు ఆసక్తి గల విద్యార్థులు మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు నేడు ఉదయం 10.00 గంటల నుండి 12.00 వరకు నిర్వహించనున్న ఎంపిక పోటీల్లో చదువు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంతో హాజరుకావాలని కోరారు. పోటీలలో కనపరిచే ప్రావీణ్యత ఆధారంగా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని ఎంఈవో తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీజేపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా సతీష్

నవతెలంగాణ - ములుగు



బీజేపీ ఎస్సీ సెల్ వెంకటాపూర్ మండల అధ్యక్షునిగా పాపయ్య పల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల సతీష్ ను ఎంపిక చేశారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా జవహర్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో సతీష్ ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు, జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ మండల కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధానా లకు అనుగుణంగా మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తానని అన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు అల్లే శోభన్ ,రాకేష్ రెడ్డి ,కన్నబోయిన వీరేందర్, కాసర్ల సురేష్, సనుగోజు రమేష్, పైడాకుల మల్లేష్, మేకల రమేష్, గొల్లపల్లి రవి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, బ్రహ్మాచారి, సదానందం, సాంబయ్య తిరుపతి, గిరిబాబు, అనిల్‌కుమార్ ,అశోక్ తదితరులున్నారు.

ఏండ్లు గడిచినా...

న్యాయమే గెలిచింది

ఆదివాసి సంఘాల నేతల హర్షం

నవతెలంగాణ - ములుగు

ఏండ్లు గడిసిన న్యాయమే గెలిసిందని ఆదివాసి సంఘాల నేతలు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు పట్టం ఉపేందర్, ఆదివాసీ గిరిజన సంకతిక సంఘం కన్వీనర్ మంకిడి బుచ్చయ్య,గిరిజన ఉద్యోగుల గౌర అధ్యక్షుడు పొదేం కష్ణ ప్రసాద్, ఏఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్, బిసి సంఘాలా నాయకులు ముంజల భిక్షపతి గౌడ్, తాడ్వాయి మండల మాజీ జడ్పీటిసి పులుసం పురుషోత్తం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ములుగు జిల్లా మంగపేట మండలంలోని 23 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతం కాదని 1973లో గిరిజనేతరులు హైకోర్టును ఆశ్రయించటం జరిగిందని, 1950 డిసెంబర్ 7 నుండి 1973 సంవత్సరం వరకు ఆదివాసీలు అప్పుడప్పుడే రాజ్యాంగ బద్ధంగా విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో ఉపయోగించుకుంటున్న సమయంలో ఆంధ్ర వలసగిరిజనేతరులు మంగపేట మండలం షెడ్యూల్ ప్రాంతాల్లో లేదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 2006వ సంవత్సరం వరకు ఆదివాసీలు రాజ్యాంగ బద్దంగా దక్కాలిసిన విద్య, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. 2006 సంవత్సరంలో ఆదివాసీ ప్రజలకు అండగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అను కూలంగా తీర్పును ఇవ్వటం జరిగిందని, 2006 నుండి 2011వరకు మంగపేట మండలంలోని 23 షెడ్యూల్ రెవెన్యూ గ్రామ పంచాయితీలు కొంత మేరకు రాజ్యాంగ అవకాశాలను అందిపుచ్చుకునే సమయంలోనే మరల గిరిజనేతరులు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తీసుకు వచ్చి నేటివరకు 23 షెడ్యూల్ గ్రామ పంచాయితీలలో నేటికి ఎన్నికలు జరగక మండల అభివద్ధి అటకెక్కిందని, అదేవిదంగా విద్య,రాజకీయ,ఉపాధి,ఉద్యోగ అవకాశాలను కూడా పూర్తిగా కోల్పోవటం జరిగిందన్నారు. ఏండ్లు గడిసిన కూడా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదివాసీల పక్షాన రాజ్యాంగ బద్దంగా అనుకూలమైన తీర్పును ఇవ్వటం వలన జిల్లా వ్యాప్తంగా మంగపేట మండలంలోని ఆదివాసీ ప్రజలు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ విద్యార్థి ఉద్యోగ కార్మిక కర్షక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

అధివాసీలకు అండగా నిలిచింది ఆదివాసీ సంఘాలే

ఏఎన్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు నరసింహమూర్తి

నవతెలంగాణ-వెంకటాపురం

మంగపేట మండలంలో ఆదివాసీల పోరాటానికి అండగా నిలిచింది ఆదివాసీ సంఘాలే అని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కోరసా నరసింహమూర్తి అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. 75ఏళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత రాష్ట్ర హైకోర్టు అడవి బిడ్డలకు అనుకూలమైన తీర్పు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఏళ్లుగా మంగపేట మండల ఆదివాసీలు భూమి హక్కులు,ఉద్యోగాలు లేక తీవ్రంగా నష్టపోయినట్టు ఆయన తెలిపేరు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ చరిత్రత్మాక మైన తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 23 షెడ్యూల్డ్ గ్రామాల్లో గిరిజనేతరుల చేత అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూమిని 1/59 ,1/70 చట్టాల ప్రకారం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఏజెన్సీ లోకి అక్రమంగా వస్తున్న గిరిజనేతరులను నిరోధించాలని అన్నారు. మంగపేట ఆదివాసీల పక్షాన అండగా నిలిసింది ఆదివాసీ సంఘాలే అని అన్నారు.

విద్యార్థులకు

బస్సు సౌకర్యం కల్పించాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-కాటారం

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆకుకూర శ్రీకాంత్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని గంగారం మోడల్ స్కూల్‌కు సంబంధించిన గూడూరు, గుమ్మాలపల్లి విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక వారం రోజులకు పైగా స్కూలుకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గురి అయ్యే పరిస్థితి ఉంది వెళ్లాలి అని అనుకుంటే రవాణా ఖర్చులు అతి భారంగా మారిపోయిన పరిస్థితి ఉందన్నారు. దీనివలన పిల్లలకు విద్య అందక భవిష్యత్తు కోల్పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. స్కూల్ యాజమాన్యం పదేపదే భూపాలపల్లి డిఎంకి విన్నవించిన స్పందించట్లేదన్నారు. తక్షణమే గూడూరు గుమ్మలపల్లికి సంబంధించిన విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. లేదంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి హకీమ్ ఇలా గర్ల్స్ కో కన్వీనర్ గడ్డం కవిత కళ్యాణి జ్ఞానేశ్వరి వెంకటరమణ ప్రత్యూష నాయకులు అప్సర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



గురుకులాలకు స్వంత భవనం నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

నవతెలంగాణ-జనగామ

అసౌకర్యాలతో గురుకులాలను నిర్వహిస్తున్నారని ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. జనగామ పట్టణ కేంద్రంలోని స్థానిక ధర్మకంచలో ఉన్న మహాత్మా జ్యోతి బా పులే గురుకుల పాఠశాలను బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ బృందం సందర్శించింది. ఈ సందరభంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, చాలి చలాని గదుల్లో విద్యా బోధన నడుస్తుందని అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించింది అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం లో విఫలం అయిందని విమర్శించారు. ప్రభుత్వా విద్యా పేదలకు అందని ద్రాక్షల అయిందని అన్నారు. ప్రతి సంక్షేమ వసతి గృహంలో మెనూ ప్రకారం భోజనం అందించాలని డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో వార్డెన్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ నాయకులు యాకు , సాయి తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులు ఆర్థికంగా ఎదగాలి

జిల్లా ఉపసంచాలకులు ధన్ రాజ్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని పాడిరైతులు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య జిల్లా ఉపసంచాలకులు ధన్ రాజ్ సూచించారు. డివిజన్ కేంద్రంలో విజయ డైరీ పాలశీతలకరణ కార్యాలయంలో డివిజన్ కేంద్రం మేనేజర్ లింగారెడ్డి అధ్యక్షతన పాడి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పాలసేకరణ ధరలు పెంచడం జరిగిందన్నారు. పాడిరైతుకు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతీ లీటరు పాలకు రూ. 4 అందిస్తున్నామని అన్నారు. ఉత్పత్తి దారులంతా ప్రభుత్వ డైరీ బలోపేతానికి సహకరించాలని, అధిక లాభాలు పొందాలని ఆశించారు. పశు దాణా సబ్సిడీ, పశుగ్రాసం విత్తనాలు, మినరల్ మిక్షర్, 50శాతం, కాల్షియం మందులు 25శాతం రాయితీపై అందిస్తున్నట్లుతెలిపారు. ముద్ర ఋణాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కేంద్ర మేనేజర్ లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, సాదం రమేష్, సూపర్ వైజర్ హన్మంతు, నీల రఘు, తదితరులు పాల్గొన్నారు.



వర్షానికి కూలిన ఆలయ గోడ ఆటో, తోపుడు బండి ధ్వంసం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలకేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి శ్రీతిరుమల నాథ స్వామి దేవాలయం ప్రహరీ గోడ కూలి ఒక ఆటో, తోపుడు బండి ధ్వంసమైంది. బుధవారం స్థానికులు మాట్లాడుతూ రాత్రి వేళ సంఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పిందని, అలాగే ప్రహరీ గోడ సమీపంలోని రెండు విద్యుత్ స్తంభాలు విరిగినట్లు తెలిపారు. స్థానికంగా దశరథ ఆటో, తోపుడుబండి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని స్థానికులు కోరారు. ఆలయ ఈఓ వంశీ, సిబ్బంది తక్షణమే స్పందించి, కూలిన గోడను తొలగించే చర్యలు చేపట్టారు.



పోడు భూముల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలను జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్బులో బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. మండలంలోని చైన్ పాక,అందుకు తండ,వెంచారామి కల్వపల్లి సంబంధించిన గిరిజన రైతులకు పట్టాలను అందజేశారు కార్యక్రమంలో చిట్యాల ఎంపీపీ వినోద వీరారెడ్డి జెడ్పీటిసి లు గొర్రె సాగర్ పులి తిరుపతిరెడ్డి సర్పంచ్లు సిద్దంకి భాస్కర్ కచ్చు మల్లేశ్ పులి సునీత అంజిరెడ్డి ఎంపీటీసీ భూక్యా సుజాత తదితరులు పాల్గొన్నారు.